RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 234 పేజీలు - 08 గురువారం 17 జులై 2025

## తెలంగాణలో రెండు రోజులు పాటు భారీ వర్షాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 16:** తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ చల్లటి వార్తను చెప్పింది. వర్షాలు లేక రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. మరోవైపు ఎండ, ఉక్కపోతతో సామాన్య ప్రజలు అవస్థలు పడుతున్నారు. రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. గురువారం రాష్ట్రంలోని నల్గొండ, సూర్యాపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే శుక్రవారం మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్ధపేట జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. మిగితా జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కూరిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఇక హైదరాబాద్‌లో బుధవారం సాయంత్రం లేదా రాత్రి తేలికపాటి వర్షం కురుస్తుందని ఉందని తెలిపింది. పలు జిల్లాలకు ఇప్పటికే ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు ఆయా జిల్లాల్లో కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.



# జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హెూదా కల్పించాలి..

● మోడీకి ఖర్గే, రాహుల్ విజ్ఞప్తి ● పలు వివరణలతో సమగ్ర లేఖ.. చట్టానికి డిమాండ్ ● పార్లమెంట్ సెషన్ నేపథ్యంలో రాజకీయ ప్రాధాన్యత



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జులై 16:** జమ్మూ కశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హెూదా కల్పించాలని కాంగ్రెస్ నాయకులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఓ లేఖ పంపించారు. ఇది హెూదా పునరుద్ధరణే అవుతుందని వివరించారు. 21 నుంచి ఆరంభమ మయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలోనే కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సి ఉంది. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హెూదాసంపూర్ణ స్థాయిలో దక్కేలా చేసేందుకు తగు బిల్లు తీసుకువచ్చి, చట్టం రూపొందించాలని ఈ లేఖలో వీరిరువురు తెలిపారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేతగా రాహుల్ ఉన్నారు. బుధవారం వారు పంపించిన లేఖ రాజకీయ వర్గాలలో మిగతా2లో...



తెలుగు రాష్ట్రాల



# జల వివాదాలకు చెక్

●ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు అంగీకారం ●సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జులై 16:** తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి అడుగు పడింది. చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని నిర్ణయించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వరంలో జరిగిన భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామా నాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు.. గోదా వరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా మిగతా2లో...



2లో

## చైనా పర్యటనకు ప్రధాని మోడీ!

# టిజిబిజికెఎస్ ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల

☛కార్మిక సంఘం నుంచి కవితకు ఉద్వాసన ☛కెటిఆర్‌తో సమావేశమైన సంఘం నేతలు ☛బిఆర్ఎస్‌కు అనుబంధంగా కార్మిక సంఘం




**తొలి అక్షరం/హైదరాబాద్,జులై16:** బిఆర్ఎస్ అనుబంధ సింగరేణి కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టిజిబిజికెఎస్ నుంచి ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితను తొలగిస్తూ పార్టీ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు టిజిబిజికెఎస్ వ్యవహారాల ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు టిజిబిజికెఎస్‌ను కల్వకుంట్ల కవిత గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం కెటిఆర్‌తో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నేతలు సమావేశమయ్యారు. పలు అంశాలపై చర్చించారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం బిఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా అనేక కార్యక్రమాలను చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ దిశగా సింగరేణి ప్రాంతంలో ఉన్న పార్టీ మిగతా2లో...



## పాకిస్థాన్‌లో భారీ వర్షాలు, వరదలు..

- మరో 24 మంది మృతి

**తొలి అక్షరం/లాహెూర్, జులై 16:** పాకిస్థాన్‌లో భారీ వర్షాలతోపాటు వరదలు ముంచెత్తుతున్నాయి. వర్షాల సంబంధిత సంఘటనల కారణంగా గత 24 గంటల్లో పంజాబ్ ప్రావిన్స్‌లో 24 మంది ప్రాణాలు కోల్పోయారు. 150 మంది గాయపడ్డారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మృతుల సంఖ్య ఇప్పటికి 140 కు పెరిగింది. గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా లాహెూర్, పంజాబ్ లోని కొన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయని, మిగతా2లో...



2లో

## దసరా నాటికి ఉప్పల్ ప్లై ఓవర్ పూర్తి

పనుల తీరును పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి

# ప్రభంజన్ మృతికి కెసిఆర్ సంతాపం




**తొలి అక్షరం/హైదరాబాద్,జులై16:** తెలంగాణ ఉద్యమకారుడు, బహుజన మేధావి, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మరణం పట్ల.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టు మేధావిగా, యాక్టివిస్ట్‌గా ప్రభంజన్ యాదవ్ చేసిన కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. ఢిల్లీలో తాను చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రభంజన్ యాదవ్ ఉద్యమ నిబద్ధత గొప్పదని మిగతా2లో...



# కాళేశ్వరంలో అవినీతి జలగలు

☛ఎసిబి దాడులతో పట్టుబడుతున్న అధికారులు ☛అవినీతిపై దృష్టి సారించిన ఇడి

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై16:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో క్రమ క్రమంగా అవినీతి అధికారుల దోపిడీ వెలుగులోకి వస్తోంది. ఎసిబి దాడులతో ఒక్కొక్కరి బాగోతం బయట పడుతోంది. అక్రమంగా వందల కోట్లు దిగ మింగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ-దశల లిఫ్ట్ ఇరిగేషన్ పథకంగా ప్రచారం పొందింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో అనేక అక్రమాలు, నాణ్యతా లోపాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. మెడిగడ్డ బ్యారేజీ వద్ద పియర్లు కుంగిపోవడం, మిగతా2లో...



## మహిళలకు స్వయం ఉపాధి పథకాలు

☛కోటిమందిని కోటీశ్వరులు చేసే బాధ్యత

☛పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటుకు కృషి

☛ఇందిరాశక్తి సంబరాల సభలో మంత్రి శ్రీధర్ బాబు

**తొలి అక్షరం/పెద్దపల్లి,జులై16:** మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయాలన్న మిగతా2లో...

## విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చర్యలు తీసుకోవాలి: డిప్యూటీ సీఎం భట్టి



2లో

# తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్

(మొదటి పేజీ తరువాయి)

బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు- పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ- ఏర్పాటు- చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు- తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ- ఏర్పాటు- చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నారన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ- నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు- చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే -టె-లిమెట్రీ- ఏర్పాటు-కు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు- ఈ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం- బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు- తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీ-ఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ది చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం.అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని సీఎం స్పష్టం చేసినట్లు- తెలుస్తుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు.ఆ ప్రాజెక్టల విషయంలో సీఎం చంద్రబాబు ఎటువంటి అభ్యంతరం తెలపలేదని తెలుస్తుంది.

# టిజిబిజికెఎస్ ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల

(మొదటి పేజీ తరువాయి)

ఎంఎల్ఎలు, ఇంఛార్జీలు, మాజీ మంత్రులతో సమన్వయం చేసుకోవాలని కెటిఆర్ దిశానిర్దేశర చేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కోసం పార్టీ తరఫున ఇంచార్జ్‌గా ఇకపై బొగ్గు గని కార్మిక సంఘం వ్యవస్థాపక సభ్యులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యవహరిస్తారని ప్రకటించారు. కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలను పార్టీ తరఫున ముందుకు తీసుకుపోవాలని, సింగరేణి సమస్యలపై మరింత పెద్దఎత్తున పోరాటం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు- తెలిపారు. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా ప్రభుత్వంపై ప్రజాక్షేత్రంతో పాటు- అనేక ఇతర రూపాల్లో ఒత్తిడి తీసుకురావాలని దిశానిర్ధేశర చేవారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికుల కోసం, సింగరేణి సంస్థ కోసం చేసిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా కార్మికుల్లోకి తీసుకుపోవాలని కెటిఆర్ సూచించారు. పది సంవత్సరాల కాలంలో సింగరేణితో పాటు- ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్న ఏ-కై-క లక్ష్యంతో కెసిఆర్ పనిచేశారని తెలిపారు. కేవలం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ-కరణలను బిఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అడ్డగోలుగా అమలు చేయడానికి వీలుకాని హామీలు ఇచ్చిన తీరుగానే సింగరేణికి కూడా మోసం చేసిందని, ఈ అంశాలను కార్మికుల దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయించినట్లు- పేర్కొన్నారు. సింగరేణి గనుల ప్రైవేటీ-కరణ కోసం బిజెపితో కలిసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలపై గళమెత్తాలని తెలిపారు. బొగ్గుగని కార్మిక సంఘానికి పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు సహకారం అందిస్తుందని వెల్లడించారు. కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. కార్మికుల కోసం పార్టీ లీగల్ సెల్ కూడా పూర్తిస్థాయి అండగా ఉంటుందని, ఏ కార్మికునికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసినా... చట్టబద్ధంగా ఎదుర్కొనేందుకు పార్టీ లీగల్ సెల్ సహకారం అందిస్తుందని తెలిపారు. త్వరలోనే సింగరేణి ప్రాంతంలో బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం ఉంటుందని కెటిఆర్ వెల్లడించారు.

# మహిళలకు స్వయం ఉపాధి పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉండేలా కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లిలో ఏర్పాటు-చేసిన ఇందిరాశక్తి సంబరాల సభకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎమ్మెల్యే విజయరమణరావుతో కలిసి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ... కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పెద్దపల్లి జిల్లాలో మహిళా సంఘాల నుంచి 9 బస్సులను ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. గతంలో కొందరు పెద్ద మనుషుల నుంచే ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకునేవారు. విద్యార్థుల యూని ఫాంలు కుట్టే పనులను మహిళా సంఘాలకే అప్పగిం చాం. సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు-, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే అవకాశం కూడా మహిళలకే ఇచ్చాం. పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు- చేస్తాం. మాజీ సీఎం కేసీఆర్ ఆంధ్ర ప్రాంతానికి నీళ్లు ఇవ్వడం గురించి మాత్రమే ఆలోచించారు. రాష్ట్ర జలహక్కుల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ మేం రాజీపడేది లేదని శ్రీధర్‌బాబు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ఇల్లు అయినా, ప్రభుత్వం అయినా చల్లగా ఉంటు-ందన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. ఏ వ్యాపారమైన మహిళలకే ఇవ్వాలని మంత్రి సీతక్క చెప్పారు. ఇల్లు ఇచ్చినా, రేషన్ కార్డు ఇచ్చినా మహిళల పేరు మీదే ఇవ్వాలంటున్నారు. రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో ఒకేసారి రూ.21వేల కోట్లు- వేశాం. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు వేశాం. తక్కువ ఇబ్బందులు, ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను రైతులు ఎంచుకోవాలని సూచించారు. బీజేపీపై మంత్రి సీతక్క హాట్ కామెంట్స్ చేశారు. తాము బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తుంటే బీజేపీ జీర్ణించుకోలేకపోతోందన్నారు. బీసీల రిజర్వేషన్లకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకమే అని ఫైర్ అయ్యారు. బీసీల సాధికారత కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు రిజర్వేషన్లు రావాలన్నారు మంత్రి సీతక్క. తన శాఖ పరిధిలోని అంశాలపై, ఇతర ప్రభుత్వ పథకాలపై మాట్లాడారు. బడి పిల్లల యూనిఫార్మ్‌ల ద్వారా మహిళ సంఘాలకు 30 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు సీతక్క. తమ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లను కూడా చేస్తోందన్నారు. అంబానీ లాంటి కోటీశ్వర్లు నడిపే సోలార్ ప్లాంట్లు- కూడా మహిళ సంఘాలకు ఇస్తున్నామని వివరించారు.

# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చర్యలు తీసుకోవాలి: డిప్యూటీ సీఎం భట్టి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై16:** భవిష్యత్ లో ఏర్పడే విద్యుత్ డిమాండ్ ను అధిగమించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఎస్పీడీసీఎల్ లో విద్యుత్ శాఖల ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు అత్యంత నాణ్యమైన కరెంట్ ను రెప్పపాటు కాలంకూడా అంతరాయం లేకుండా ప్రజలకు అందిస్తున్నాం అని చెప్పారు. గత ఏడాది మార్చి 24న 308.45 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను సరఫరా చేయగా.. ఈ ఏడాది 18 మార్చిన 335.19 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను సరఫరా చేయడం జరిగిందని చెప్పారు. ఇది రాష్ట్ర చరిత్రలో ఇదే అత్యధికం అని అన్నారు.గత ఏడాది మార్చి 8న 15,497 మెగావాట్ల పీక్ డిమాండ్ ఏర్పడగా.. ఈ ఏడాది మార్చి 20న 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ ఏర్పడిందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. సుమారు 2000 మెగావాట్ల అదనపు డిమాండ్ ఏర్పడినప్పటికీ రెప్పపాటు కాలం కూడా విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయగలిగామని తెలిపారు.రాష్ట్రంలో విద్యుత్ పీక్ డిమాండ్ 2024 నుంచి 9.8 శాతం చొప్పున పెరుగుతోందని.. 2034 నాటికి ఇది 33,773 మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉందని కేంద్ర సంస్థలు విశ్లేషించినట్టు తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు స్థలం కొరత నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న 12.5 మిలియన్ యూనిట్ల ట్రాన్స్ఫార్మర్ల స్థానంలో 16 మిలియన్ యూనిట్ల పవర్ ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రెన్యూవబుల్ ఎనర్జీపై పూర్తిగా దృష్టి సారించాలని అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, జెన్కో సిఎండి హరీష్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో అవినీతి జలగలు

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణంలో లోపాలు, డిజైన్ లోపాలను నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, ఈ ప్రాజెక్టులో పనిచేసిన అధికారులపై అవినీతి ఆరోపణలు తీవ్రమయ్యాయి. ఈ విషయంపై జస్టిస్ పీసీ ఘోస్ కమిషన్ విచారణ జరుపుతోంది. ఈడీ ఈ కేసులో నగదు లావాదేవీలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ మురళీధర్ రావు ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. ఆయనపై అవినీతి ఆరోపణలు రావడంతో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంతో సహా 10 ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించగా, దాదాపు 200 కోట్ల రూపాయల విలువైన ఆస్తులు గుర్తించారు. ఇందులో విల్లాలు, ఫ్లాట్‌లు, ఓపెన్ ఎ÷-లాట్‌లు, వాణిజ్య భవనాలు, బ్యాంక్ డిపాజిట్లు, బంగారం వంటివి ఉన్నాయి. ఈ క్రమంలో ఈ ప్రాజెక్టులో పనిచేసిన మరికొంత మంది ఇంజనీర్లపై కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫోకస్ చేసింది. ప్రభుత్వ ధనాన్ని సొంత కంపెనీల్లో పెట్టుబడులుగా మళ్లించడం, విదేశాల్లో ఖరీదైన డెస్టినేషన్ వెడ్డింగ్‌లు నిర్వహించడం వంటి అక్రమాలపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. ఈ సందర్భంగా, మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ మురళీధర్ రావు, ఎక్స్‌క్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్, మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ భూక్యా హరిరామ్ నాయక్ సహా పలువురిపై ఆరోపణలు ఉన్నాయి.ఈడీ దృష్టి ఇప్పుడు మురళీధర్ రావు కొడుకు అభిషేక్ రావు నడుపుతున్న కంపెనీలపై కూడా ఫోకస్ చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధిత లావాదేవీల ద్వారా అక్రమంగా సంపాదించిన డబ్బును అభిషేక్ రావు కంపెనీల్లో పెట్టు-బడులుగా మళ్లించినట్లు- ఆరోపణలు ఉన్నాయి. ఈ పెట్టు-బడులపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని, అక్రమ లావాదేవీల ద్వారా ఆస్తులు కూడబెట్టినట్లు- ఆరోపణలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో మొదటిసారిగా ఈడీ నగదు లావాదేవీలపై దృష్టి సారించింది. ఈ ప్రాజెక్టు నిధులను అక్రమంగా సొంత కంపెనీల్లో, విదేశీ ఖర్చుల్లో పెట్టు-బడులుగా మళ్లించినట్లు- ఆరోపణలు ఉన్నాయి. ఈడీ, ఏసీబీ నుంచి మురళీధర్ రావు, నూనె శ్రీధర్, హరిరామ్ నాయక్‌లకు సంబంధించిన అవినీతి కేసు వివరాలను కోరనుంది. ఈ విచారణ ద్వారా, ప్రాజెక్టు నిధుల దుర్వినియోగం, బినామీ లావాదేవీలు, అక్రమ ఆస్తుల సముపార్జన వంటి అంశాలను లోతుగా పరిశీలించనుంది.

# జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించాలి..

(మొదటి పేజీ తరువాయి)

ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆర్టికల్ 370 రద్దు తరువాత జెకె స్వరూపం మారింది. కేంద్ర పాలిత ప్రాంతం అయింది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సి ఉంది. లడఖ్‌ను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో చేర్చాలని కూడా ఈ లేఖలో తెలిపారు. ప్రధాని మోడీ ఈ విషయాలలో స్పందించాల్సి ఉందన్నారు.గడిచిన ఐదేళ్లుగా జమ్మూ కశ్మీర్ ప్రజలకు రాష్ట్ర హోదా లేకుండా పోయింది. అక్కడి జనం ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్రం స్పందించాల్సి ఉందని, జనాభిప్రాయం మేరకు ఇందుకోసం చట్టం తీసుకురావడమే ప్రధాన అంశం అవుతుందని తెలిపారు. జమ్మూకశ్మీరీల డిమాంవ్‌లో నిజాయితీ ఉంది. పైగా రాష్ట్రహోదా చట్టబద్ధం. వారి రాజ్యాంగ , ప్రజాస్వామిక హక్కుగా రాష్ట్ర హోదా ఉందని తెలిపారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్రాల హోదా కట్టబెట్టిన సందర్భాలు ఉన్నాయి. జమ్మూ కశ్మీర్ విషయంలో ఇందుకు విరుద్ధంగా జరిగిందిం. స్వాతంత్ర్య భారతదేశంలో తొలిసారిగా ఓ ప్రాంతం రాష్ట్రప్రతిపత్తిని కుదించి కేంద్ర పాలిత ప్రాంతం (యుటి) చేసేశారని విమర్శించారు. ప్రధాని మోడీ పలు సార్లు రాష్ట్ర హోదా కల్పించడం జరుగుతుందని చెప్పారని, 2024 మే 19న భువనేశ్వర్‌లో జరిగిన సభలో ఈ రాష్ట్ర హోదా కల్పిస్తామని చెప్పారని, దీనిని తాము గుర్తు చేస్తున్నామని లేఖలో తెలిపారు.శ్రీనగర్‌లో కూడా మోడీ ఇదేచెప్పారని, పార్లమెంట్‌లో చెప్పినట్లుగానే ఈ హామీ నిలబెట్టుకుంటామని కేంద్రం చివరికి సుప్రీంకోర్టుకు కూడా తెలియచేసుకుందని ఇరువురు నేతలు తెలిపారు. సాధ్యమైనంత వరకూ తొందరల్లోనే పునరుద్ధరణ జరుగుతుందని చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నామని లేఖలో పేర్కొన్నారు. కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న లడఖ్ ప్రాంతీయుల హక్కులు వారి భూములు, గుర్తింపు, వారి సాంస్కృతిక విశిష్టతల పరిరక్షణకు ప్రత్యేకించి ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి కేంద్రం చర్యలు తీసుకోవల్సి ఉంది. ఇది ఈ యుటిని రాజ్యాంగపు ఆరో షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా సిద్ధిస్తుందని తెలిపారు. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణకు కాంగ్రెస్ నేతల లేఖ పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సెషన్ నేపథ్యంలో ఈ డిమాండ్‌ను ఖర్గే, రాహుల్ ప్రధానికి తెలియచేయడాన్ని తాము స్వాగతిస్తున్నామని ఆయన స్పందించారు.

# చైనా పర్యటనకు ప్రధాని మోడీ!



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జులై 16:** ప్రధాని నరేంద్ర మోడీ ఆగస్టులో చైనాకు వెళ్లనున్నారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ చైనాలోని టియాంజిన్‌లో జరిగే షాంఘై సహకార సంస్థ(ఎస్‌సిఒ) సదస్సులో భారతదేశం తరఫున ప్రధాని మోడీ హాజరయ్యే అవకాశం ఉంది. రష్యా అధినేత పుతిన్ ఇతర ప్రముఖ నేతలు హాజరయ్యే సమ్మిట్‌లో భారత ప్రధాని ప్రాతినిధ్యం కీలక పరిణామం కానుంది. 2019 తరువాత మోడీ చైనాకు వెళ్లడం ఇదే తొలిసారి అవుతుంది. 20 దేశాల నేతలు పాల్గొనే సదస్సు నేపథ్యంలోనే భారత్ చైనా ద్వైపాక్షిక సంబంధాల విషయం కూడా ప్రస్తావనకు వచ్చే వీలుంది.గల్వాన్ లోయ వివాదం ఇప్పుడు దలైలామా ఉదంతం ఇతర విషయాల దశలో ప్రధాని మోడీ చైనా పర్యటనకు వెళ్లడం కీలక పరిణామమే కానుంది. ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలు, ఉద్రిక్తతలు, ట్రంప్ సుంకాల మోతల దశలో షాంఘై సదస్సు కీలక అంతర్జాతీయ స్థాయి సమ్మేళనం అవుతుందని భావిస్తున్నారు. ప్రత్యేకించి ఆసియాలో పరస్పర సహకారం దిశలో చైనా బీ భారత్‌లు ముందుకు సాగేందుకు కూడా ఈ సమ్మిట్ ఓ వేదిక అవుతుందని భారత దౌత్యవర్గాలు విశ్లేషించాయి. చైనా పర్యటనకు ముందు ప్రధాని మోడీ జపాన్‌లో పర్యటిస్తారు. ఆగస్టులోనే ఈ పర్యటన ఉంది. ఆసియా దౌత్య రంగంలో ప్రధాని మోడీ చైనా జపాన్ పర్యటన పట్ల అంతర్జాతీయ ఆసక్తి ఏర్పడింది.

# పాకిస్థాన్‌లో భారీ వర్షాలు, వరదలు..

(మొదటి పేజీ తరువాయి)

గురువారం వరకు ఇవి కొనసాగుతాయని అధికారులు చెప్పారు. లాహోర్‌లో పిడుగు పడి ఇళ్ల పైకప్పులు కూలిన మూడు సంఘటనల్లో 12 మంది చనిపోయారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఉన్నారు. థోకర్ నియాజ్ బెయిగ్ ఏరియాలో ఈ సంఘటన జరిగింది.ఫైసలాబాద్‌లో ముగ్గురు, పాక్‌పట్టమ్‌లో ఒకామె, ఇద్దరు పిల్లలు చనిపోయారు. షేక్‌పుర, భక్కర్, బాహవలినగర్, షక్కోట్‌ల్లో ఒక్కొక్కరు వంతున ఒకారోలో ఇద్దరు ఇళ్లు కూలి చనిపోయారు. మంగళవారం నేషనల్ డైసాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డిఎంఎ) వర్షాల వల్ల కలిగే నష్టాలను అంచనా వేసింది. జూన్ 26 నుంచి ఈ సంఘటనల్లో 116 మంది చనిపోయారని తెలిపింది. పంజాబ్ ముఖ్యమంత్రి మర్యం నవాజ్ మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపం తెలిపారు. సహాయ కార్యక్రమాలు సరిగ్గా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

# దసరా నాటికి ఉప్పల్ ఫ్లై ఓవర్ పూర్తి

## • పనుల తీరును పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై16:** ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుధవారం ప్రభుత్వం విఫ్ బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ జాతీయ రహదారిపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన పనులు ఆర్థిక వనరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ గట్కారీతో సైతం చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించామని కోమటిరెడ్డి వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేగాన్ని పెంచి పరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. నగరంలో పివి ఎక్స్‌ప్రెస్ హైవే తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ గా పేరున్నదని స్పష్టం చేశారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు-లోకి తీసుకొస్తామని మంత్రి తెలియజేశారు. నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆపేయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతల రోడ్డుపై అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని కారణాల వల్ల కారిడార్ పనులు పూర్తి కాలేదని, ఈ విషయంలో ఎవరినీ తప్పు పట్టాల్సిన అవసరం లేదన్నారు.

# ప్రభంజన్ మృతికి కెసిఆర్ సంతాపం

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ అన్నారు. మహాత్మా ఫూలే, అంబేద్కర్ సామాజిక తాత్విక ఆలోచనా దృక్పథంతో, బీసీ కులాల హక్కులు, పురోగతి కోసం నిత్యం తపించే ప్రభంజన్ యాదవ్ మరణంతో తెలంగాణ ఒక గొప్ప తాత్వికున్ని, సామాజిక ఉద్యమకారున్ని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. శోక తప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభంజన్ మృతికి కెటిఆర్, హరీష్ రావు, కవిత తదితరులు కూడా సంతాపం తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని పరిశీలించిన రాష్ట్ర కాంగ్రెసు పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 16:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కదిరేణిగూడెం గ్రామంలో రాష్ట్ర కాంగ్రెసు పార్టీ నాయకులు మాజీ మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యెల్లంల సంజీవరెడ్డి బుధవారం రోజున పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వారి సమస్యలు అడిగి తెలుసుకుని తొందరగా ఇల్లు నిర్మాణం చేసుకొని గృహ ప్రవేశం చేయాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు సూచించారు. అదే విధంగా అర్హులైన పేదవారికి విడతలో ఇందిరమ్మ ఇల్లు పెట్టండి అని గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెసు పార్టీ నాయకులు, ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు(ఎల్ఓసి)ల పంపిణి

- **34 మంది లబ్ది దారులకు అందచేసిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 16:** సీఎంఆర్ఎఫ్ చెక్కులను షాద్ నగర్ లోని ఎమ్మెల్సి కార్యాలయం లో లబ్దిదారులకు అందచేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఫరూక్ నగర్ మండలానికి చెందిన చిత్తాపూర్ సుగుణ, చెన్నయ్య, ఉమంత్యాల సునీత,గడ్డం హరీష్, అలవాల పవన్ కుమార్,వన్నాడ నవ్య రాణి,తీగలపల్లి పవన్ కుమార్, గుడవారతి శ్యాంసుందర్,అనిమి పద్మమ్మ, కేశంపేట మండలానికి చెందిన కాసారపు రంగయ్య, శ్రీనయ్య ,భూపాల్ రెడ్డి,అంజమ్మ, చాపల జంగయ్య,రేణుక,కొత్తూరు మండలానికి చెందిన సభావాత్ కిషన్,ప్రవీణ్ కుమార్,రజిత తల్లోజు, నరసింహారెడ్డి,సురేందర్ రెడ్డి,మైలారం సింధు, నందిగామ మండలానికి చెందిన కట్న జ్ఞానేశ్వర్, మామిలపల్లి పెంటయ్య, చౌదర్ గూడ మండలానికి చెందిన పిట్ట అనిత,లింగమ్మ,జనార్ధన్ రెడ్డి, కడ్తాల మండలానికి చెందిన బట్టు యశోద,కుల్కచర్ల మండలానికి చెందిన మల్లమ్మ, చిన్న చింతకుంట మండల్ చెందిన పుష్పలత,దామరగిద్ద మండలానికి చెందిన బోయిని రాములు, మరికల్ మండలానికి చెందిన రామచంద్రయ్య లకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మరియు పెంట్లవెల్లి మండలానికి చెందిన కర్ణకోట శ్రీనివాసులు,చిన్నంబావి గ్రామానికి చెందిన కుంభకారి



నరేష్ లకు LOC లను మొత్తం 34 మంది లబ్ది దారులకు అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు జడ్పిటిసి రామకృష్ణ, బాబురావు,శేఖర్ పంతులు,కాట్న రవీందర్,ప్రమోద్ పంతులు,యారం శేఖర్ రెడ్డి,నాగిళ్ళ వెంకటేష్, యాదగిరి రావు, బాలరాజు గౌడ్, శ్రీశైలం యాదవ్, గోపాల్ గౌడ్,పిట్టా ప్రేమ్ కుమార్,అశోక్ రెడ్డి,శివరాజ్ గౌడ్, మధుసూదన్ రావు,అజయ్ నాయక్,సోలిపూర్ ఆంజనేయులు, రమేష్ యాదవ్,మున్నూరు నరేందర్,అనమోని నరసింహులు,ఆనంద్ యాదవ్, రెడ్యా నాయక్, నరేందర్ రెడ్డి,మహేష్,రాజు ,నర్సింలు, ధర్మ, జంగిలి కుమార్,ఘనపూర్ నర్సింలు,జంగయ్య,దినేష్ సాగర్,గుట్ట రాజు, అన్మరి రాజు,సుధీర్,మధు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు

- **ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి తిరుపతి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 16:** షాద్ నగర్ పట్టణ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత చెంది తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలోనీ వారి స్వగృహంలో స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ తో కలిసి జర్నలిస్టులు భాస్కర్ టీయూడబ్ల్యుజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు, రమేష్ టియు డబ్ల్యూ జె (ఐ జె యు) కార్యదర్శి రంగారెడ్డి జిల్లా, శ్రీనివాస్ టీయూడబ్ల్యూజే (ఐజేయు) షాద్ నగర్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు, విష్ణు 6టీవీ లు కలిసి తిరుపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీడియా ప్రతినిధులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ తోపాటు పూల మాలలు, శాలువాలతో తిరుపతిరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## ఘనంగా చెంది తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు

- **షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 16:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ సీనియర్ నాయకుడు 16 వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ చెంది తిరుపతి రెడ్డి జన్మదినంసందర్భంగా షాద్నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ గారు,ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యదయ్య యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్ నేతలు రఘు నాయక్, శ్రీను నాయక్,హరినాడ్ రెడ్డి,



గూడవీరశం,జగదీశ్వర్ అప్ప,బాలరాజు గౌడ్,,ముబారక్ అలీ ఖాన్, ఖదీర్,గంగ మోని సత్తయ్య బ్యాటరీ కృష్ణా రెడ్డి, కొప్పునూరి ప్రవీణ్ ,జయ ప్రకాష్ రవితేజ, దిలీప్ అశోక్ జ్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు నూతన రేషన్ కార్డుల ప్రక్రియపై సమీక్షించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 16:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల ప్రక్రియపై బుధవారం రోజున సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 'తొలి అక్షరం' దినపత్రికకు అరుదైన గుర్తింపు

- **మూడు భాషల్లో ఆర్ఎన్ఐ అనుమతి మంజూరు**
- **ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా వార్తా పత్రికలు**
- **డీపీఆర్వో రాజేంద్రప్రసాద్**
- **'తొలి అక్షరం' ఎడిటర్ పస్తం సైదులుకు స్వీటు తినిపించిన డీపీఆర్వో రాజేంద్రప్రసాద్**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో,జూలై16:** 'తొలి అక్షరం' దినపత్రికకు అరుదైన గుర్తింపు లభించింది. తెలుగు, హిందీ, ఇంగ్లీష్‌తో సహా మూడు భాషల్లో రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్‌పేపర్స్ ఫర్ ఇండియా (ఆర్ఎన్ఐ) అనుమతి పొందిన సందర్భంగా, 'తొలి అక్షరం' ఎడిటర్ పస్తం సైదులు మహబూబాబాద్ ప్రజా సంబంధాల శాఖ జిల్లా అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎడిటర్ పస్తం సైదులు డీపీఆర్వో రాజేంద్రప్రసాద్ కి స్వీట్ లు తినిపించారు. ఈ ఆత్మీయ సమావేశంలో డీపీఆర్వో రాజేంద్రప్రసాద్ కూడా 'తొలి అక్షరం' ఎడిటర్ పస్తం సైదులుకు స్వయంగా స్వీటు తినిపించి తమ సంతోషాన్ని, ఆత్మీయతను చాటుకున్నారు. తొలి అక్షరం పత్రిక ఎడిటర్ పస్తం సైదులు కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజలకు సమాచారాన్ని చేరవేయడంలో మీడియా పాత్రపై క్లుప్తంగా చర్చించుకున్నారు. ఈ భేటీ జిల్లా సమాచార, ప్రజా సంబంధాల విభాగం, స్థానిక మీడియా మధ్య సత్సంబంధాలకు నిదర్శనంగా నిలిచింది. **ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా వార్తా పత్రికలు: డీపీఆర్వో రాజేంద్రప్రసాద్** ఈ సందర్భంగా మహబూబాబాద్ డీపీఆర్వో పసునూరి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ....ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వార్తాపత్రికలు కీలక వారధులుగా పనిచేస్తా యని అభిప్రాయపడ్డారు. 'తొలి అక్షరం' దినపత్రిక ప్రజల మన్ననలు పొందుతూ, ప్రభుత్వ ప్రశంసలను అందుకుంటూ రోజురోజుకు ఎదుగుతోందని కొనియాడారు. మూడు భాషల్లో ఆర్ఎన్ఐ అనుమతి లభించడం పత్రికకు మరింత బలాన్ని చేకూరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అనుమతితో 'తొలి అక్షరం' పత్రిక తమ సేవలను మరింత విస్తృత పరిచి, విస్తృత పాఠకులకు మరింత దగ్గరవ్వుతుందని పేర్కొన్నారు. ఐజేయూ జిల్లా అధ్యక్షులు చిత్తలూరి శ్రీనివాస్, 'తొలి అక్షరం' మహబూబాబాద్ బ్యూరో విలేకరి అంబాల కుమార్, విలేకరులు మిట్టగడుపుల మహేందర్,ఫోటోగ్రాఫర్ సాక్షి మురళి, వర్మ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పానుగంటి రాణికి డాక్టరేట్

- **సన్మానించిన పలువురు కాలనీ వాసులు, నేతలు**
- **షాద్‌నగర్‌కు గర్వకారణం**





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 16:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని శ్రీనివాస కాలనీకి చెందిన పానుగంటి రాణి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ప్రతిష్టాత్మక డాక్టరేట్ (పీహెచ్.డి) పట్టా పొందారు. ఈ సందర్భంగా ఆమెను కాలనీ వాసులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజిక్స్‌లో అసోసియేట్ ప్రొఫెసర్ డా. నథానియేల్ పర్యవేక్షణలో రాణి తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. ఆమె "ఇన్వెస్టిగేషన్ ఆఫ్ స్ట్రక్చరల్, ఎలక్ట్రికల్ అండ్ మాగ్నెటిక్ ప్రాపర్టీస్ ఆఫ్ రేర్ ఎర్త్ (సీరియం, గాడోలీనియం, డిస్ప్రొజియం) డాప్డ్ నికెల్-జింక్ నానో ఫెరైట్స్" అనే అంశంపై లోతైన అధ్యయనం చేసి తన థీసిస్‌ను సమర్పించారు. పీహెచ్.డి పూర్తి చేయడానికి ముందు, పానుగంటి రాణి నాగర్‌కర్నూల్ జిల్లాలోని గిరిజన గురుకుల డిగ్రీ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఆమె కేశంపేట మండలం కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా తమ సేవలను అందిస్తున్నారు. రాణి సాధించిన ఈ అద్భుత విజయాన్ని పురస్కరించుకుని శ్రీనివాస కాలనీ వాసులు, మాజీ కౌన్సిలర్ శాంతమ్మ కుమారులు బిఎస్ సుదీర్, సుమదీర్ (బబ్లు), కాట సుదీర్, ప్రవీణ్, అనిల్, శ్రీకాంత్ గౌడ్, కార్తీక్, పానుగంటి రమేష్, లింగం కుటుంబ సభ్యులు ఆమెను సన్మానించి అభినందించారు. పానుగంటి రాణి సాధించిన ఈ డాక్టరేట్ షాద్‌నగర్ పట్టణానికి గర్వకారణంగా నిలిచింది.

## అనుబంధ సంఘాల సదస్సుకు పిలుపునిచ్చిన గుండాల హెల్పింగ్ సోసైటీ అధ్యక్షులు సింగారం రమేష్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 16:** పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జూలై 22వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దివ్యంగులకు 4000 నుండి 6000 వరకు వితంతువులు మరియు ఒంటరి మహిళకు మరియు గీత కార్మికులకు 2000 నుండి 4000 వరకు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ భారీ అనుబంధ సంఘాల సదస్సుకు పిలుపునిచ్చారు. గుండాల మండలం వెల్మజాల గ్రామం నుండి కమిటీలు వేసి అధిక సంఖ్యలో తీసుకు వస్తానని యాదాద్రి భువనగిరి జిల్లా హెల్పింగ్ సోసైటీ అధ్యక్షులు సింగారం రమేష్ తెలిపారు. కచ్చిగాళ్ల మధు, సంగి వెంకటయ్య, సింగారం రాజేష్, బొడ్డుపల్లి ఉప్పలయ్య, తైదాల లక్ష్మీనారి, గురుకు ప్రమోద్, సింగారం పిచ్చయ్య, వాల్సా రాజు, నిరటి దేవయ్య, బొడ్డుపల్లి బిక్షపతి, సింగారం సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## బొడ్డుపెల్లి సోమయ్య దశదినకర్మలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**తొలి అక్షరం/దంతాలపల్లి జులై 16:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని బోడ్లడా గ్రామానికి చెందిన బొడ్డుపల్లి వెంకన్న తండ్రి అయిన బొడ్డుపెల్లి సోమయ్య దశదినకర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్, అయన వెంట తొర్రూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ , దంతాలపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్,సమన్వయ కమిటీ సభ్యులు, మండలంలోని జిల్లా నాయకులు,మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

## విద్యార్థులకు తరగతి డైరీలను పంపిణీలో యం ఈ ఓ శ్రీదేవి, ఎస్సై రాజు




**తొలి అక్షరం/దంతాలపల్లి జులై 16:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి పాఠశాలలో నూతన ఒరవడి,ప్రైవేట్ పాఠశాలకు దీటుగా రానిస్తున్న జెడ్పి హెచ్ ఎస్ దంతాలపల్లి లో విద్యార్థులకు తరగతి డైరీలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యం ఈ ఓ శ్రీదేవి, స్థానిక ఎస్సై రాజు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు తరగతి డైరీ నిర్వహించడం మంచి కార్యక్రమంగా కొనియాడారు.ప్రధానోపాధ్యాయులు శ్రీ వేణు మాధవ రెడ్డి, దంతాలపల్లి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ లావణ్య సతీష్, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీదేవి, సురేంద్ర గుప్తా, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అభిమానుల సమక్షంలో తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు




**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 16:** కాంగ్రెస్ సీనియర్ నాయకులు డైనమిక్ లీడర్ చెంది తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా పట్టణంలోని ఆయన నివాసంలో ఏవీఎం బద్రర్స్, బీసీ మహాసభ నాయకులు మహేష్ వర్మ,శ్రీధర్ వర్మ,బీసీ యువత ఉపాధ్యక్షులు మంగ అశోక్,చల్లా భరత్ లతో కేక్ కటింగ్ చేసి ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకలలో బిసి మహాసభ కార్య నిర్వాహక కార్యదర్శి,మరియు పులిందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ప్రవీణ్ కుమార్, వెంకటరమణ, వెల్జర్ల గణేష్ గౌడ్, వీరితో పాటు స్థానిక నాయకులు పెద్దలు విశ్వం, చెంది మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ ,రఘు నాయక్, శ్రీను నాయక్, అజయ్ వర్మ, పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన ఆది జాంబవ యువజన సంఘం



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 14:** రామన్నపేట వెల్లంకి గ్రామంలో కత్తుల బాలమణి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది వాళ్ల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆది జాంబవ యువజన సంఘం తరపున 3000రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఆది జాంబవ యువజన సంఘం అధ్యక్షులు సండ్ల లింగయ్య , ఉపాధ్యక్షులు తలారి శేఖర్ , కోశాధికారి కురుమ వెంకటేష్ , సహాయ కార్యదర్శి చేన్ని స్వామి ,సహాయ కార్యదర్శి జింక లింగయ్య ,సభ్యులు నకిరేకంటి మహేష్, చేగురి ముత్యాలు, కుల పెద్దలు జింక యాదయ్య ఎర్రోళ్ల నరసింహ తలారి నరసింహ చేగూరి మల్లేష్ సండ్ల నరసింహ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిఆర్‌పి వేముల సంతోష్ కుటుంబానికి 1.75.000 రూపాయలు ఆర్థిక సాయం

- అందించిన పెద్దవంగర మండల ఉపాధ్యాయులు



**పెద్దవంగర జులై16 (తొలి అక్షరం):** పెద్దవంగర మండలం లోని అవుతాపురం లో ఇటీవల కాలంలో మండల వనరుల కేంద్రంలో సి ఆర్ పి గా విధులు నిర్వహిస్తున్న వేముల సంతోష్ గారి భార్య వేముల ఝాన్సీ గారు మరణించడం జరిగింది.. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మొత్తం కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వేముల సంతోష్ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి, వారి భార్యకు శ్రద్ధాంజలి ఘటించి,1,75,000(అక్షరాల ఒక లక్ష 75 వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని వేముల సంతోష్ గారి కూతురు వేముల అబుదామిని పేరు మీద ఫిక్స్ డిపాజిట్ ఎస్ బి ఐ పెద్దవంగర బ్యాంకులో చేయడం జరిగింది, పిక్సుడ్ బాండ్ పేపర్ ను ఎం ఈ ఓ శ్రీ బుధరావు శ్రీనివాస్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో చిట్యాల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎర్రోజు విజయకుమార్, వడ్డెకొత్తపల్లి పి జి ఎచ్ ఎం శేషవల్లి మేడమ్ ఉపాధ్యాయ సంఘాల సమన్వయ కమిటీ నాయకులు సోమారపు ఐలయ్య, వెలిదె సురేష్, ఎర్ర వెంకన్న, చిక్కాల సతీష్, కోడూరు మధుసూదన్ రెడ్డి, యాకయ్య ,నిరంజన్, సి ఆర్ పి లు నిరంజన్, రంగయ్య పాల్గొన్నారు

## సంగెం గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్



**తొలి అక్షరం/ కేశంపేట్ ,జులై 16:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో కేశంపేట్ మండలం సంగెం గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్,అనంతరం గ్రామస్తులు పెద్దఎత్తున వీర్ల పల్లి శంకర్ ను సన్మానించారు, ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యదయ్య యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరశం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప ,కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, నేతలు రఘునాయక్ ఇబ్రహీం,వినయ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి అనుసుయా,సురేష్ రెడ్డి,పల్లె ఆనంద్ కుమార్,గిరి, మధు యదయ్య,భాస్కర్ గౌడ్,కరుణాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో విద్యార్థుల సమయానుగుణంగా గ్రామాలకు బస్సులు నడపాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

**తొలి అక్షరం/రామన్నపేట జులై 16:** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడిపి విద్యార్థుల తీవ్రమైన సమస్యను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయకుమార్ ఆర్టిసి అధికారులను డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంతకాల సేకరణ నిర్వహించి అనంతరం మాట్లాడుతూ రామన్నపేట మండలంలో అమ్మనబోలు, వేములకొండ, కక్కిరేణి,చౌటుప్పల్ ప్రధాన రూట్లో బస్సులు సకాలంలో నడవక పోవడంతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని దీని మూలంగా చదువును మానేయాల్సి వస్తుందని ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తూ రోజుకు సుమారుగా 100 రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తుందని అనేకసార్లు విన్నవించిన ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు పెడచెవిన పెడుతున్నారని అన్నారు. వెంటనే బస్సులు పునరుద్ధరించి విద్యార్థుల సమయానగుణంగా బస్సులు నడపాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నార్కెట్పల్లి డిపోను ముట్టడిస్తామని హెచ్చరించారు. మండల నాయకులు బత్తిని సందీప్ బూడిద ఆదిత్య భూక్య సంతోష్ యాదాసు కళ్యాణి చైతన్య పాల్గొన్నారు

## దోపతి దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఈగ మల్లేశం

- సింగారం గ్రామంలో విషాదం
- కుటుంబానికి అండగా ఉంటానని హామీ
- కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై16:** ఐనవోలు మండలం సింగారం గ్రామానికి చెందిన వరంగల్ జిల్లా డీసీసీబీ బ్యాంక్ మాజీ ఛైర్మన్ దివంగత దోపతి దామోదర్ రెడ్డి తల్లి సూరమ్మ అనారోగ్యంతో కన్నుమూశారు.ఈ విషయం తెలుసుకున్న కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం వెంటనే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ...దోపతి దామోదర్ రెడ్డి కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ సర్పంచ్ అనిమిరెడ్డి మధుసూదన్ రెడ్డి,డీసీసీబీ బ్యాంక్ డైరెక్టర్ జైపాల్ రెడ్డి, శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన మాజీ ఛైర్మన్ సిలువేరు కుమార స్వామి,పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఉప్పరపల్లి నీటి తీర్వ సంఘం మాజీ ఛైర్మన్ కరిమిళ్ల సంపత్ రావు,డాక రెడ్డి,తిలక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలి...

- ఫరూక్ నగర్ టీఎస్ యుటిఎఫ్ శాఖ డిమాండ్
- డిప్యూటేషన్ల రద్దుపై ఎంఈఓ కు వినతి పత్రం అందజేసిన టిఎస్ యుటిఎఫ్



**తొలి అక్షరం/ఫరూఖ్ నగర్, జులై16:** ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మౌఖిక డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని ఫరూఖ్ నగర్ మండల టిఎస్ యుటిఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల డిప్యూటేషన్, సర్దుబాటుల అంశాలను సంబంధించి ఫరూక్ నగర్ మండల ఎంఈఓ మనోహర్ కు స్థానిక టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ నేతలు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరువులు మాట్లాడుతూ... డిప్యటేషన్ల ద్వారా విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని దీనిని అరికట్టాలని వారు కోరారు. అదేవిధంగా జడ్పీహెచ్ఎస్ వెలజర్ల పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల ఉత్తర్వులను రద్దు చేయాలని, అక్కడి విద్యార్థులకు జరుగుతున్న నష్టాన్ని నివారించాలని వారు కోరారు. ఉపాధ్యాయుల సర్దుబాటును విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తికి తగిన విధంగా సవరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ నేతలు ఎన్ నరసింహులు, బి సత్యం, ఎస్ మహేష్, కృష్ణ, బాలయ్య తదితరులు ఉన్నారు.

## ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ నిబద్ధతతో విధులు నిర్వహించాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్






**తొలి అక్షరం/కాజీపేట జులై 16:** వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కాజీపేట పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసులు సిపికి గౌరవ వందనం చేశారు. పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సిపి పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సీసీటీ ఎన్ఎస్ విభాగాల పనితీరును సంభందిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు పెండింగ్ కేసులు, కోర్టు కేసులు ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అలాగే అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడి,డిసీలు,మిస్సింగ్,ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖ పరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులను పోలీస్ అధికారులు పారదర్శకంగా న్యాయం అందించాలని ప్రజల నమ్మకాన్ని కలిగించడంతోపాటు పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ నిబద్దతో విధు లు నిర్వహించాలని ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతో పాటు మర్యాదపూర్వకంగా వారి ఫిర్యా దు లు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా,కాజీపేట ఎసిపి ప్రశాంత్ రెడ్డి,కాజీపేట ఎస్సైలు నవీన్ కుమార్,శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దందాపై డిఈ ఓకి వినతిపత్రం

- ఫీజుల దోపిడిని అరికట్టాలని డీఈవో కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు
- ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్

**తొలి అక్షరం/నెక్కొండ జూలై 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోనీ ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి , ఫీజుల దోపిడీ కొనసాగిస్తున్న , అనుమతి లేకుండా పుస్తకాలు అమ్ముతున్న స్థానిక ఎం ఈ ఓ ఏమాత్రం పట్టించుకోవడంలేదని, భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఎస్ ఎఫ్ ఐ ) నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు . ప్రైవేట్ పాఠశాలల ఆర్థిక దోపిడిని అరికట్టాలని కోరుతూ వరంగల్ డీఈవో కార్యాలయంలో సూపర్డెంట్ జ్యోతి కి వినతిపత్రం అందజేశారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ మాట్లాడుతూ.. నెక్కొండ మండలంలో ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ , ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ, లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న, ఇక్కడ విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లుగా, వ్యవహరిస్తున్నారని, స్థానిక ఎం ఈ ఓ కు అనేక మార్లు ఈ దోపిడి పై ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు .తక్షణమే ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని ,ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాల తో కుమ్మక్కైన నెక్కొండ ఎంఈఓ రత్నమాల ని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు . లేని పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ వినోద్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి అక్షిత, తదితరులు పాల్గొన్నారు




## మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంతో అత్యవసర సమావేశం నిర్వహించిన మండల విద్యాశాఖ అధికారి వి,రత్న మాల






**తొలి అక్షరం/నెక్కొండ జూలై 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో అన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి వి, రత్నమాల విద్యా వ్యవస్థకు, విద్యకు సంబంధించిన కొన్ని నిర్ణయాలను ప్రకటించారు. వీటిని అందరూ తప్పక పాటించాలని ఆదేశించారు. అవి: పాఠశాల ప్రాంగణంలో టెస్ట్ బుక్కులు, ఎమ్మార్పీ రేట్ల ప్రకారం మాత్రమే అమ్ముకోవచ్చని తెలిపారు. ఇతర యూనిఫామ్ షూస్, లాంటివి అమ్మకూడదని తెలిపారు. అలాగే నకిలీ సర్టిఫికెట్స్ లు ఏ పాఠశాల ఇచ్చినా కూడా సీరియస్ గా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే నెక్కొండ మండలంలోని ఏ ఒక్క ప్రైవేటు పాఠశాలలో " సీ బీ ఎస్ ఈ సిలబస్ గాని కరికులం గాని పర్మిషన్ లేదని" తెలియజేయడం జరిగింది. నెక్కొండలోని ఒకటి, రెండు పాఠశాలలు " సీ బీ ఎస్ ఈ, పర్మిషన్ ఉందని" తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయం నా దృష్టి కూడా వచ్చింది. అలాంటి ప్రచారం ఇక పై ఏ పాఠశాల పైన అయిన చేసినా తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, లేనిచో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. నెక్కొండ మండల సామాన్య ప్రజలందరూ కష్టపడి తమ పిల్లల మంచి భవిష్యత్ కోసం చదువుపించుకోవాలనే ఉద్దేశంతో ప్రవేటు పాఠశాలలకు పం పించే తల్లిదండ్రులకు తెలియజేయడం ఏమనగా నెక్కొండ మండలంలో ఏ ఒక్క ప్రైవేటు పాఠశాలలో కూడా " సీ బీ ఎస్ ఈ సిలబస్ కానీ, కారుకులం లాంటివి" ఏమీ లేవు. కాబట్టి మీ కష్టం, మీ డబ్బులను వృధా పోకుండా ఏ ప్రైవేటు పాఠశాలలో అయినా స్టేట్ సిలబస్ మాత్రమే చదివించే విధంగా చూసుకోండి. ఒక వేళ ఏ పాఠశాల లైనా మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తే, వెంటనే విద్యాశాఖ అధికారిని సంప్రదించండి. మీరు చదివిపించేటువంటి పాఠశాలలో సీ బీ ఎస్ ఈ, సర్టిఫికెట్ ఇస్తారా? టిసి ఇస్తారా? స్టడీ సర్టిఫికెట్ సి బిఎస్సి ఇస్తారా? అని ముందే గమనించి అడిగి, ఆ ప్రైవేటు పాఠశాలలో మీరు ఎక్కువ డబ్బులు కట్టండి. ఎందుకంటే నెక్కొండ మండలంలో ఏ పాఠశాలలో కూడా సీబీఎస్సీ కరికులం, సిలబస్ లేదని స్వయంగా మండల విద్యా శాఖ అధికారే తెలియజేయడం జరిగింది. అలాంటి ఆధారాలు ఏవి లేకుండా మీ శ్రమ, మీ డబ్బులు వృధా చేసుకోకండి. నెక్కొండ మండల పాఠశాలకు పంపించే తల్లిదండ్రులు అర్థం చేసుకోండి. విద్యా శాఖ అధికారి, పత్రిక ముఖంగా తెలియజేసిన చదువుకున్న తల్లిదండ్రులు అర్థం చేసుకోండి. సీబీఎస్ఈ, కరికులం గాని సీబీఎస్ఈ సిలబస్ గాని ఉన్న పాఠశాలలు నెక్కొండలో లేవు. చదువు కున్న తల్లిదండ్రులు కూడా మోసపోకండి.అనుమానం ఉంటే మండల విద్యాశాఖ అధికారిని కలవండి.

## కాళేశ్వరం ప్రాజెక్టు గురించి వాస్తవాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ చేసిన మాజీ మంత్రి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 16:** కాళేశ్వరం ప్రాజెక్టు వాస్తవాలు, ఏ రకంగా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు నల్గొండ జిల్లాలోని సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడలోని రెండున్నర లక్షల ఎకరాలకు, ఆలేరు, భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గాలలోని కొన్ని వేల ఎకరాలకు నీళ్లు అందించిందో కళ్ళకు కట్టినట్లు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రజలకు వివరించే కార్యక్రమంలో నల్గొండ మాజీ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులతో కలిసి పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్.మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కాలేశ్వరం ప్రాజెక్ట్ లోని వివిధ బ్యారేజ్లు, పంప్ హౌస్ లు స్వయంగా తిరిగి, వారు చూసిన విషయాలను, అనుభవాలను పంచుకున్నారు.సూర్యాపేటలో జరిగిన ఈ కార్యక్రమంలో నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లోని వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన గుజ్జు బాల రాజుని పరామర్శించి 5వేల ఆర్థిక సహాయం అందచేత

- రాష్ట్ర మహిళా కార్పోరేషన్ చైర్పసన్ బండ్రు శోభారాణి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 16:** సికింద్రాబాద్ యశోద హాస్పిటల్లో డిశ్చార్జ్ అవుతున్న తరుణంలో యాదాద్రి భువనగిరి జిల్లా పెద్ద కందుకూరు ప్రీమియర్ ఎక్స్లోజివ్ కంపెనీలోని పిఆర్డీసి సెక్షన్ 2 గత పది రోజుల క్రింద ప్రమాదానికి గురైన తాళ్లగూడెంకి చెందిన కార్మికుడు గుజ్జు బాల్ రాజుని పరామర్శించి వైద్యులను కండిషన్ తెలుసుకొని, కంపెనీలో ప్రమాదానికి గురైన ప్రతి కార్మికుడికి కంపన్జేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలను అందజేసిన రాష్ట్ర మహిళ కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి.



## నూతనంగా ఎన్నికైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుని సన్మానించిన చిన్న కోర్పోలు గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ నాయకులు



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మరియు నెక్కొండ మండల పి సి సి మెంబర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఆశీస్సులతో నూతనంగా ఎన్నుకొనబడిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని గా ఎన్నికైన భక్కి అశోక్ ని సన్మానించిన చిన్నకోర్పోలు గ్రామ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని ఎల్లయ్య ,చింతల వేణుగోపాల్, గంగపురి చంద్రమౌళి, కొయ్యడ ఐలయ్య, కొయ్యడ రాజు, పులి శ్రీనివాస్, ఆత్మకూరు సతీష్, ఆత్మకూరి శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్, ఆత్మకూరు ఎర్ర సారయ్య, తో లింగాల మల్లేష్, లింగాల మల్లయ్య, తోగరు రాజు, కాసాని అశోక్, అన్న బోయిన పెద్దరాజు,పడాల రాజు, పులి రాజు, బొడ్డుపల్లి యాకయ్య, పులి రంజిత్, బానోతు మోహన్, బానోతు సహదేవు, భానుతు జగదీష్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళ నాయకులు యూత్ క్లబ్ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది.

## మీడియాపై దాడులు సమచితం కాదు

- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి
- షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ కేపీని కలుసుకున్న ఎమ్మెల్సీ





**తొలి అక్షరం/షాద్ నగర్,జులై 16:** మీడియాపై దాడులు బెదిరింపులు వ్యక్తిగత కక్షలు రాజకీయాలలో శోభాయమానం చేకూర్చవనీ మీడియా లేకపోతే సమాజంలో వాస్తవ పరిస్థితి తెలిసే అవకాశం నీతో మాత్రం లేదని అలాంటి మీడియాపై దాడులను తాను ఎట్టి పరిస్థితులలో క్షమించనని పాలమూరు ఎమ్మెల్సీ, షాద్ నగర్ బిఆర్ఎస్ నేత నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం షాద్ నగర్ పట్టణంలోని రైతు కాలనీలో సీనియర్ జర్నలిస్టు ఖాజాపాషా కేపీ స్వగృహంలో ఆయన ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఇటీవల కెపి వాహనాన్ని కృత తెలియని వ్యక్తులు దోషం చేసిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. సమాజంలో ఇలాంటివి మంచి సంస్కృతి కాదని అన్నారు. సమాజంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా ప్రతినిధుల పట్ల ఇలాంటి భయానక వాతావరణ సృష్టించడం, అంతర్గతంగా బెదిరింపులకు దిగడం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. పోలీసులు ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మీడియా జోలికి వస్తే భవిష్యత్తులో ఎలా ఉంటుందో పోలీసులు కఠిన చట్టాల ద్వారా నిరూపించాల్సిన అవసరం ఉందన్నారు. సభలు సమావేశాలు పెట్టి నాయకులు మీడియా గురించి గొప్ప విషయాలు చెప్పే బదులు ఇలాంటి ఆపత్కాల పరిస్థితుల్లో జర్నలిస్టులకు స్వయంగా ప్రత్యక్షంగా అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులకు రాజకీయ నాయకులు అండగా నిలబడే సమయం ఆసన్నమైందని ఇలాంటి భౌతిక దాడులు ఎవరు హర్షించరని నవీన్ రెడ్డి స్పష్టం చేశారు. సందర్భంగా నవీన్ రెడ్డి వెంట మాజీ ఎంపిటిసి మాధవి రవీందర్, గణేష్ రెడ్డి, అదేవిధంగా నందిగామ జర్నలిస్టులు యాదయ్య, సందీప్, తదితరులు ఉన్నారు. మీడియాకు అండగా నిలబడని నాయకులు, మేధావులు, తదితర వర్గాల గురించి సమాజంలో ప్రజలు అనుమానిస్తారని పేర్కొన్నారు.

## మండల కేంద్రంలోజేఏఎస్ గార్డెన్లో సీపీఐ మండల కార్యవర్గ సమావేశం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ ( సీపీఐ ) మండల కార్యవర్గ సమావేశం జే ఏ ఎస్ గార్డెన్లో సోలిపురం లింగారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం స్వాగతిస్తూ ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని అన్నారు. బతుకు తెరువు కోసం వలస పోయిన వారు హైదరాబాద్లో ఉంటున్నారని వారికి ఇళ్లను తొలగించడం సరికాదని అన్నారు . వ్యవసాయ రంగంలో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా అప్పు చేసి ట్రాక్టర్లు కొనుక్కోవడం వల్ల ఇందిరమ్మ ఇళ్లకు అర్హులు కాదని తొలగించడం సరికాదన్నారు. పేరుకు పేదలకు ఇల్లు ఇస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్న ప్రభుత్వం పాత ఇల్లు కూలగొట్టిన తర్వాత రోడ్డున పడేయడం దుర్మార్గం అని అన్నారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా వర్తింపజేయాలని అన్నారు. సాగుకు యోగ్యమైన వ్యవసాయ భూమికి రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు కూడా రైతు భరోసా చెల్లించలేదని అన్నారు. పోరంబోకు, గుట్టలు వెంచర్లకు, బంచరాయి,పౌల్ట్రీ ఫారంలకు భూమి తొలగించినప్పటికీ సాగుకు యోగ్యమైన భూమికి రైతు భరోసా వేయక పోవడం అంగట్లో అన్ని ఉన్న అల్లు నోట్లో శని ఉన్నచందంగా ఉందని ఆయన ఎద్దేవా వేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని లేనియెడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రగతిశీల పోరాటాలు నిర్వహించి పేద ప్రజలకు అండగా ఉంటామని అన్నారు. వితంతు, వృద్ధాప్య, వికలాంగులకు కొత్త పెన్షన్లను నమోదు చేసుకున్నప్పటికి విడుదల చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వెంటనే పెన్షన్లు మంజూరు చేసి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, సహాయ కార్యదర్శి మహ్మద్ నయీమ్, మండల కార్యవర్గ సభ్యులు జల్ది రాములు, జక్క దయాకర్ రెడ్డి, యాస బుచ్చిరెడ్డి, గుర్రం రాజమణి, కల్వల నరసయ్య, మారుపాక అంజయ్య, బొబ్బల లాల్ రెడ్డి, కసర బోయిన సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డికి ఘన స్వాగతం



**తొలి అక్షరం/కాజీపేట జూలై 16:** హనుమకొండ లోని హంటర్ రోడ్డు డి కన్వెన్షన్ హాల్లో అధినేత్రి మహిళా నాయకత్వ శిబిరానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి విచ్చేసిన సందర్భంగా కాజీపేటలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కే.ఆర్ దిలీప్ రాజు జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రేవంత్,కాజీపేట మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భోగి కృష్ణ,బస్కే ప్రణయ్,ఎండి అమీర్,ఆవుల నవీన్,భాను ప్రసాద్,కత్తి సుధీర్, సుధాకర్,డోలి సాగర్ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ధన్యవాదాలు

- బిఆర్ మండల ప్రధాన కార్యదర్శి బి మాదారపు శ్రీనివాస్



**తొలి అక్షరం/నర్సంపేట ,జూలై 16:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఇటీవలే ప్రకటించిన మండల కార్యవర్గంలో తనపై నమ్మకం వుంచి పార్టీ యొక్క ముఖ్య పధవి అయిన మండల ప్రధాన కార్యదర్శిగా మాదారపు శ్రీనివాసు ను ఎంపీక చేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ ఎన్నికకు సహకరించిన మండల అద్యక్షులు బాల్నే.వెంకన్న కి మండల బాధ్యులకి,లింగగిరి గ్రామపార్టీ బి ఆర్ ఎస్ నాయకులకు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతే కాకుండా పార్టీ ఏ బాద్యత అప్పజెప్పిన పార్టీ ఎధుగుధలకు అహర్నిశలు శ్రమిస్తానని పార్టీ నాయకుడి మాటే వేదంగా పాటిస్తానని ప్రతి బి.ఆర్.ఎస్ కార్యకర్తనీ కుటుంబ సభ్యుడినిగా భావించి అందరితో కలిసి ముందుకు సాగుతానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఆర్థిక సహాయం అందించిన తాజా మాజీ సర్పంచ్ వెల్లంకి ఎడ్ల మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట జులై 16:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో కత్తుల బాలమణి (45) అనారోగ్యంతో మరణించడం జరిగింది. కావున బాలమణి దహన సంస్కారాల కోసం వెల్లంకి గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి 5000/- రూ నగదు వారి తండ్రిగారైన ఎడ్ల సుదర్శన్ రెడ్డి ద్వారా బి ఆర్ యస్ /పార్టీ మాజీ అధ్యక్షులు ఎడ్ల నరేందర్ రెడ్డి 5000/- మృతురాలు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి తన వంతు సహాయం చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పున్న వెంకటేశం గ్రామ కార్యదర్శి పిట్ట మహేందర్ రెడ్డి, ఎడ్ల రామచంద్ర రెడ్డి, వరికుప్పల భాస్కర్ సండ్ల లింగయ్య తలరీ నర్సింహా, సండ్ల నర్సింహా మరియు ,ఎడ్ల శ్రీధర్ రెడ్డి, రమేష్ సింగ్, దీక్షిత్ రెడ్డి ప్రజలు పాల్గొన్నారు

## ఆకస్మికంగా ఎరువుల దుకాణాల తనిఖీ

**తొలి అక్షరం/బొమ్మనహల్ జులై 16:-** మండల పరిధిలోని, ఉద్దేహాల్ గ్రామంలో, శ్రీ శారదా దేవి సీడ్స్ అను విత్తన దుకాణాన్ని, వ్యవసాయ శాఖ,అధికారి,కర్నూలు ఏ.డి.ఏ,యన్.సాలురెడ్డి,విజిలెన్స్ డిపార్ట్మెంట్,నుండి,ఎన్,నరేంద్ర భూపతి,మరియు బొమ్మనహల్ మండల వ్యవసాయ అధికారి, సాయికుమార్,ఫర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్ తో,పాటు విత్తనపు నిల్వలను పరిశీలించడం జరిగినది,విత్తనం కొనుగోలు చేసిన,ప్రతి ఒక్క రైతుకు కచ్చితంగా బిల్లు ఇవ్వాలని తెలియజేశారు,

## ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

- చేసిన మండల విద్యాశాఖ అధికారి వి. రత్నమాల



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 16:** వరంగల్ జిల్లా నెక్కొండ . లోని అమీన్ పేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఎం ఈ ఓ రత్నమాల, బుధవారం టై, బెల్ట్ ,పలుకలు , క్రేయాన్స్ లు పంపిణీ చేశారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు రంగారావు ,రవీందర్, పాఠశాల హెడ్మాస్టర్ వీరన్న, ఉపాధ్యాయులు ప్రతాప్, సుల్తానా, డి సీఈ బి అసిస్టెంట్ సెక్రటరీ యాకూబ్ రెడ్డి, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిన్ కోడ్ మార్పు సంబంధించి ప్రజలకు విజ్ఞప్తి

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 16:** మహబూబాబాద్ పట్టణంలోని కొత్త బజారు (New Abadi) ప్రాంత ప్రజలకు తెలియజేయునది ఏమనగా,ఇప్పటి వరకు వారు ఉపయోగిస్తున్న 506101 పిన్ కోడ్ బదులుగా, ఇప్పటి నుండి ి506102 పిన్ కోడ్ ఉపయోగించాల్సిందిగా మహబూబాబాద్ సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ ఎండి నయీముద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల వచ్చిన సాంకేతిక మార్పుల వల్ల ఉత్తరాల డెలివరీ జాప్యం తగ్గించుటకు పిన్ కోడ్ మార్పు అవసరం ఉందని, ముఖ్యంగా మహబూబాబాద్ కొత్త బజారు ప్రజలు, వ్యాపారస్తులు, ప్రభుత్వ కార్యాలయాలు, ఉద్యోగులు మరియు అన్ని వర్గాల ప్రజలు దీనిని గమనించి 506102 పిన్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## భవిత కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఐఈ కో ఆర్డినేటర్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా:** ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో గల భవిత కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ కార్యాలయ ఐఈ కో ఆర్డినేటర్ పి.లింగారెడ్డి సందర్శించడం జరిగినది.భవిత కేంద్రంలో ప్రతి బుధవారం మరియు శనివారం నిర్వహించే పిజియో థెరపీ క్యాంపును పరిశీలించడం జరిగినది. అదేవిధంగా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు అందించే విద్యను ఎంఆర్పీ ఆత్మకూరు(ఎం)ను పరిశీలించడం జరిగినది. జిల్లా ఏఎంఓ షేక్ జాని అఫ్గన్ మరియు మండల విద్యాధికారి కె.మహాదేవ రెడ్డి,ఫీజియో తెరపిస్ట్ డా.శ్రీనివాస్,ఐఈఆర్పీ సిహెచ్.బాలరాజు తదితరులు పాల్గొనడం జరిగినది.

## వనమహోత్సవంలో భాగంగా ఇంటింటికి మొక్కలు పంపిణీ కార్యక్రమం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో బుధవారం రోజున కమిషనర్ మరియు డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ సూచన మేరకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఒకటో వార్డులో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ బి . జగన్ మోహన్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఈ వెంకటేష్, పరిపాలన విభాగానికి సంబంధించిన కీర్తి, వార్డ్ ఆఫీసర్లు, ఆర్పీలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు .



## అక్రమ కలప వ్యాపారులను వదిలిపెట్టి..

# జర్నలిస్టులపై అక్రమ కేసులు

- ప్రకృతి సంపద నాశనం చేస్తున్న వారికి పలువురు రాజకీయ నాయకుల అండదండలు
- ఇదేమని ప్రశ్నించిన జర్నలిస్టులపై అక్రమ కేసులు
- నిజా నిజాలు తెలుసుకోకుండా కేసులు చేస్తున్న పోలీసులు
- రాజకీయ నాయకుల వత్తిళ్లకు పోలీసులు జీ హుజూర్.?
- జర్నలిస్టులను బెదిరించిన వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు
- తప్పుడు ప్రచారాలపై న్యాయ పరంగా చర్యలు తప్పవు





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 16:** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం శ్రీరంగాపూర్ గ్రామ శివారులో ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లను నరికి అక్రమంగా కలప తరలిస్తున్న ఘటనలో సమాచారం అందించిన మీడియాపైనే కేసులు నమోదు చేసిన కొందుర్గు పోలీసుల తీరు విమర్శలను ఎదుర్కొంటుంది. లారీని అడ్డుకొని ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించి అప్పగించినందుకు జర్నలిస్టులపై కక్షపూరితంగా ఓ అక్రమ కలప వ్యాపారి పోలీసులతో కుమ్మక్కై రాజకీయ నాయకులు అండదండలతో కేసులు పెట్టిన తీరు వివాదాస్పదమైంది. ప్రకృతి సంపదను నాశనం చేసే అక్రమ కలప వ్యాపారులను వదిలిపెట్టి ప్రశ్నించిన జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించడం బాధాకరం.. ఎలాంటి ఆధారాలు లేకపోయినా అడ్డగించిన జర్నలిస్టులపై తప్పుడు వార్తలు రాసి పలు పత్రికల్లో ప్రచారం చేసిన సదరు జర్నలిస్టులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొందుర్గు పోలీసులను కోరడం జరుగుతుందని అలాగే అక్రమ కలప వ్యాపారులు బెదిరింపులకు గురిచేసి తప్పుడు కేసులు బనాయించినందుకు వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సదరు పోలీసు శాఖను కోరడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులను బెదిరించిన వారిపై కూడా పోలీస్ స్టేషన్ లో లిఖితపూర్వక ఫిర్యాదు చేసినట్లు బాధితులు పేర్కొన్నారు. ప్రశ్నించిన ప్రతి జర్నలిస్టులపై తప్పుడు రాతలు రాస్తూ తప్పుడు కేసులు బనాయిస్తున్న వ్యక్తులను శిక్షించాలని కోరడం జరిగింది. సమాజంలో జరిగే అన్యాయాలను ఎత్తి చూపిస్తూ వాస్తవాలను రాస్తూ ఎవరికి తలవంచకుండా వ్యవహరించిన జర్నలిస్టుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని సమాజంలో జరిగే అవినీతి అక్రమాలను ప్రశ్నించినందుకు జర్నలిస్టులపై వరుస దాడులు చేస్తూ అక్రమ కేసులు బనాయించడం చూస్తుంటే మీడియాకు స్వేచ్ఛ ఎక్కడ ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి సదరు పోలీసులు వత్తాసు పలకడం మరియు నిజానిజాలు తెలుసుకోకుండా ఎలాంటి సమాచారం సేకరణ చేయకుండా ఎవరో ఏదో చెప్పారని రాజకీయ నాయకుల అండదండలతో అక్రమ కలప వ్యాపారులు ఎలాంటి అఘాయిత్యాలకైనా పాల్పడడానికి వెనుకంజ వేయడం లేదని తెలుస్తోంది. ఇలాంటి వారిని వదిలి పెట్టి జర్నలిస్టుపై తప్పుడు కేసులు బనాయించడం శోచనీయం. పోలీసులు రాజకీయ నాయకుల వత్తిళ్లకు లోనవుతున్నట్లు తేటతెల్లమవుతుంది. ఈ మొత్తం వ్యవహారాలు కొన్ని కీలక ఆడియోలు ఇప్పుడు పలువురి చేతికి ఎంజాయ్ ఇవి వెలుగు చూస్తే అటు పోలీసుల పరువు ఇటు అక్రమ వ్యాపారులు బండారం బయటపడే అవకాశం ఉందని తెలుస్తుంది. ఇప్పటికైనా నిజా నిజాలు తెలుసుకొని వ్యవహరించాలని జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని జర్నలిస్టు సంఘాల నాయకులు కోరుతున్నారు.

# సమాజంలో గౌరవం, ఉన్నత స్థానం చదువుతోనే సాధ్యం

- అందే బాబయ్య బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
- బడుగు బలహీన వర్గాల ఆణిముత్యం, విద్యార్థిని వైష్ణవి
- బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంకనోళ్ల వెంకటేష్
- అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ చదువులో రాణించాలి
- బీజేపీ రాష్ట్ర యువ నాయకులు వంశీకృష్ణ
- ఐఐటీ లో సీటు సాధించిన విద్యార్థిని వైష్ణవి ను అభినందించిన బీజేపీ నాయకులు





**తొలి అక్షరం/ఫరూక్ నగర్, జులై 16:** ఫరూక్ నగర్ మండల కిషన్ నగర్ గ్రామంలో 10 తరగతిలో 576 మార్కులతో ఐఐటీలో సీటు సాధించిన మొగిలిగిద్ద పాండు, శివలీల ల కూతురు వైష్ణవి ని అభినందించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య మరియు వంశీకృష్ణ, ఎంకనోళ్ల వెంకటేష్, బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు విట్యాల నర్సింహ ఆధ్వర్యంలో అభినందించడం జరిగింది.కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల సురేష్, శివ శంకర్, కృష్ణ, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు. అందే బాబయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో గౌరవం మర్యాద, ఉన్నత స్థానం ఒక్క చదువుతూనే సాధ్యమని, చదువుకుంటే దేనైన సాధించవచ్చు అని తెలిపారు. ఆర్థిక అసమానతలు చదువు తోనే దూరం అవుతాయి అని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒక అమ్మాయి పదో తరగతిలో అధ్యధిక మార్కులు సాధించి ఐఐటీలో సీటు సాధించడం అంటే మామూలు విషయం కాదని, విద్యార్థిని వైష్ణవి ని ప్రోత్సహించిన తల్లితండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఒక పేద కుటుంబం నుంచి, ఎంతో కష్టపడి చదువుకొని ఐఐటీలో సీటు సాధించిన వైష్ణవిను అందరూ అమ్మాయిలు ఆదర్శంగా తీసుకోవాలని, చదువుకు కొలమానం లేదని, కష్టపడి చదువుకుంటే విజయాలు తమంతట తామే వరిస్థాయి అని, కాబట్టి ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలని అలాంటి వారికి మేము కూడా తోడుగా వారి అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు.వంశీకృష్ణ,ఎంకనోళ్ల వెంకటేష్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, చదువుకంటేఈ ప్రపంచంలో ఎక్కడైనా గౌరవంగా బ్రతకవచ్చు అని మనిషికి పేదరికం ,కులం, డబ్బు ఇవేవీ శాశ్వితం కావని ఒక్క చదువుతూనే దేనైన శాసించే శక్తి, ఆర్థిక అసమానతలు లేని సమాజం నిర్మాణం సాధ్యం అవుతుందని అన్నారు.ప్రపంచ మేధావి గా గుర్తించబడ్డ, భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను గుర్తించింది కూడా ఒక చదువే అని, చదువుతూనే దేనైన సాధించవచ్చని, ఈ ప్రపంచంలో కొనలేనిది ఏది అయినా ఉంది అంటే అది ఒక చదువే అని తెలిపారువిద్యార్థిని వైష్ణవి కష్టపడి చదువుకొని ఐఐటీలో సీటు సాధించిన ఈ అమ్మాయిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, మరియు ప్రోత్సహించిన వారి తల్లితండ్రులను ప్రత్యేకంగా అభినందించారు.

# మానుకోటను మ్రానుకోట మార్చుదాం

- పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది
- ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి: ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 16:** మహబూబాబాద్ నియోజకవర్గంను మ్రానుకోట తీర్చిదిద్దేందుకు ప్రజలు,అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ కోరారు. ప్రభుత్వ లక్ష్యం కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయం తో కృషి చేయాలన్నారు.ఈదులపూసపల్లి చెరువును ఈకో టూరిజం తో అభివృద్ధి చేస్తూ,వాకింగ్ ట్రాక్ ,రోప్ వే లను ఏర్పాటు చేస్తూ, లేక్ వ్యూ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.తెలంగాణ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ మండలం, జామండ్లపల్లి గ్రామంలో వన మహోత్సవం 2025 కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షణ కోసం రేవంత్ సర్కార్ వనమహాత్సవం కార్యక్రమంకు శ్రీకారం చుట్టిందన్నారు.జిల్లా లో వివిధ శాఖల ఆధ్వర్యంలో సుమారు 50 లక్షల మొక్కలు నాటేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.వనమహోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని,ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అని తెలిపారు, ఇండ్లలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని,సహజ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు, ప్రతి ఒక్కరూ విధిగా ఇండ్లలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.నందన వనం, అర్బన్ పార్క్,



జమాండ్లపల్లి గ్రామంలో వాచ్ టవర్ ను ప్రారంభించారు.సుమారు 2 కోట్ల ,20 లక్షల తో ఈ అభివృద్ధి పనుల చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఐపీఎస్,విశాల్ బత్తుల ఐఎఫ్ఎస్ జిల్లా అటవీ శాఖ అధికారి, లెనిన్ వత్సల్ టొప్పో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), అరిపిన్ని వెంకటేశ్వర్లు అటవీ మండల అధికారి,వంగూరు చంద్రశేఖర్ రావు అటవీ మండల అధికారి, కె. జ్యోత్స్న దేవి అటవీ క్షేత్రాధికారి, పి. సురేష్ ఉప-అటవీ క్షేత్రాధికారి, వి. చంద్రయ్య వన రక్షకుడు.జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్కే విల్లాస్‌లో ఘనంగా పట్టణ యువ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి జన్మదిన సంబరాలు

• చిన్ననాటి స్నేహితుని జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా జరిపించిన గౌరవాధ్యక్షుడు యాదయ్య శాలువాలతో సన్మానం...పూలదండలతో సత్కారం • జన్మదిన వేడుకల్లో ఉల్లాసంగా... ఉత్సాహంగా పాల్గొన్న కమిటీ సభ్యులు • జన్మదినం సందర్భంగా మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని కమిటీ సభ్యుల ఆకాంక్ష • జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న అధ్యక్షుడు బంటారం మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ఇంజమూరి గోపాల్, పోలేపల్లి రమేష్ గౌడ్ • జన్మదిన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన యువ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి • తమ అభిమాన నాయకుని జన్మదిన కార్యక్రమం ఘనంగా జరపడం పట్ల సంతోషం వ్యక్తం పరిచిన సీఎస్కే కాలనీ సభ్యులు



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 16:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ యువ కాంగ్రెస్ నాయకుడు, అందరి అభిమాన ధనుడు, ఆపదలో ఉన్నామంటే ప్రతి ఒక్కరికి తన సహాయ సహకారాలు అందించి నిరంతరం ప్రజా సంక్షేమానికి పాటుపడే నవతరం యువ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు తన చిన్ననాటి ప్రాణ మిత్రుల సమక్షంలో, సీఎస్కే విల్లాస్ లోని కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సీఎస్కే విల్లాస్ కమిటీ గౌరవ అధ్యక్షుడు అరటి యాదయ్య నేతృత్వంలో ఘనంగా జరిగాయి. యువ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకల శుభ సందర్భాన్ని పురస్కరించుకొని సీఎస్కే విల్లాస్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెంది తిరుపతిరెడ్డిని శాలువాలతో సన్మానించి, పూలదండలతో సత్కరించి కేక్ కట్ చేయించి, గజమాలను వేసి న భూతో న భవిష్యత్ అనే విధంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చెంది తిరుపతి రెడ్డి జన్మదినం సందర్భంగా సీఎస్కే కాలనీలోని సిద్ధి వినాయక దేవస్థానం ఆలయ పురోహితుడు గన్నోజు ప్రకాష్ వేద ఆశీర్వచనం తో, వేద మంత్రాలతో చెంది తిరుపతిరెడ్డిని ఆశీర్వదించారు. ఈ జన్మదినం వేడుకల కార్యక్రమంలో చెంది తిరుపతిరెడ్డి చిన్ననాటి స్నేహితులు, కమిటీ సభ్యులు, సీఎస్కే విల్లాస్ లోని విల్లా యజమానులు పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి ఆ భగవంతుని కరుణా, కృప, కటాక్షాల వలన తన రాజకీయ జీవితంలో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆ విధంగా భగవంతుడు సహకరించాలని, ఆయన అనుకున్న కోరికలన్ని నెరవేరాలని, దేవదేవుని ఆశీస్సులతో అయిన రాజకీయ ప్రస్థానం, వ్యాపార పరంపర ఆకాశమంత ఎత్తుకు ఎదగాలని అయన నిండు నూరేళ్లు ఇలాంటి జన్మదిన పండుగలు మరిన్ని జరుపుకోవాలని, ఆయన కుటుంబం సుఖ సంతోషాలతో వెలుగొందాలని, నిరంతరం తన మిత్రుల భవితవ్యానికి ఆయన గమనం కొనసాగాలని, ప్రజల కోరికలకు అనుగుణంగా ఆకాంక్షల మేరకు ఆయన అడుగులు పడేవిధంగా ఆ భగవంతుడు ఆశీర్వదించాలని కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఆకాంక్షించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో సీఎస్కే కమిటీ గౌరవ అధ్యక్షులు అరటి యాదయ్య, అధ్యక్షుడు బంటారం మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్, ఉపాధ్యక్షులు ఇంజమురి గోపాల్, పోలపల్లి రమేష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి మ్యాన బాలకృష్ణ, సహాయ కార్యదర్శి బిక్షపతి, దత్తాత్రేయ, నాగిళ్ళ కిషోర్ కుమార్, రాఘవేందర్ రెడ్డి, ప్రశాంత్, అడ్వైజర్ కమిటీ మెంబర్స్ దాస చంద్రశేఖర్, డాక్టర్ చందులాల్ రాథోడ్, డాక్టర్ శివానంద్, డాక్టర్ కిరణ్, డాక్టర్ నాగవర్ధన్ రెడ్డి, డాక్టర్ రాజేష్, నగిల ప్రభాకర్, నాగిళ్ళ కుమారస్వామి, హరి భూషణ్ పటేల్, వెంకటయ్య యాదవ్, బుడ్డి గోపాల్ నారాయణ, దన్నాడ శ్రీనివాస్, అదెట్లా రాజు, రవి వర్మ, సందీప్ గౌడ్, జ్ఞానేశ్వర్, నరేందర్, ఎం అశోక్ కుమార్, వినయ్, మురళీకృష్ణ, న్యాయ సలహాదారులు ఇంజమూరి నర్సింలు, హరికిషన్, హరీష్, మీడియా సలహాదారులు రాఘవేందర్ గౌడ్ సందీప్ గౌడ్, మరియు చెంది తిరుపతిరెడ్డి బాల్య మిత్రులు నడికుడ రఘునాథ్ యాదవ్, ఎన్ వెంకట్రామిరెడ్డి, న్యాయవాది గుండుబావి శ్రీనివాస్ రెడ్డి, గంధం ఆనంద్ కుమార్, దండు శంకర్, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ బుచ్చయ్య, నందిగామ కృష్ణ, సరాపు మల్లేష్, పట్టంశెట్టి నందీశ్వర్, గ్యాస్ పాండు, గుడిపల్లి త్రినాథ్, యామ శ్రీను, కిషన్ నగర్ కట్ట వెంకటేష్ గౌడ్, చెరుకుపల్లి సురేష్,



చెరుకుపల్లి శ్రీనివాస్, నాగిళ్ల భవాని ప్రసాద్, కాలనీ వాసులు, సీఎస్కే కాలనీ విల్లాస్ ఓనర్లు, తదితరులు పాల్గొన్నారు.

---

## కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖకు ధన్యవాదాలు తెలిపిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 16:** ఘట్కేసర్–యాదాద్రి (రాయగిరి) 33 కి.మీ ఎంఎంటిఎస్ విస్తరణకు సంబంధించి "జీరో అవర్" సందర్భంగా 03/04/2025 భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నకు సమాధానమిచ్చినందుకు కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రవనీత్ సింగ్ బిట్టు (రైల్వేలు)కి ధన్యవాదాలు తెలిపారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి 100 కోట్లు చెల్లించినందుకు, ఈ ప్రాజెక్టుకు పూర్తిగా నిధులు సమకూర్చినందుకు మీకు మరియు అశ్విని వైష్ణవ్ కి భువనగిరి ప్రజల తరపున నా అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు.భూసేకరణకు సంబంధించి ఈ పనిని వేగవంతం చేయడానికి సంస్థతో సమన్వయం చేసుకుంటుందని అన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

## తూప్రాన్పేట్ గురుకుల హాస్టల్లో విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 16:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేటలోని జ్యోతిబాపూలే హాస్టల్‌లో ఐదో తరగతి విద్యార్థిని ఆత్మహత్యకు కాంగ్రెస్ సర్కార్ వైఫల్యమే కారణం. పురుగుల అన్నం తినలేక అవస్థలు పడుతున్న చిన్నారులు కనీస సౌకర్యాలు లేని హాస్టల్లో ఉండలేక చివరికి ప్రాణాలు తీసుకోవడం గురుకులాల దుస్థితికి అద్దం పడుతోంది.ఇప్పటికే గురుకులాల్లో 90 మంది విద్యార్థులు వివిధ కారణాలతో మరణించినా ముఖ్యమంత్రికి సోయి రావడం లేదు. ఇప్పటికైనా గురుకులాల్లో మోగుతున్న ఈ మరణమృదంగాన్ని ముఖ్యమంత్రి ఆపకపోతే తల్లిదండ్రుల శాపనార్థాలు తగిలి ఈ కాంగ్రెస్ సర్కారు కుప్పకూలడం ఖాయం అంటున్న చౌటుప్పల్ మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు.



## కమీషన్లు రావనే విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు చెల్లించడం లేదు ప్రభుత్వం

• 8వేల కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

• బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 16:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లిస్తే కమీషన్లు రావని అదే కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తే 20% నుంచి 30 %శాతం కమీషన్లు వస్తాయని అందుకే 30 లక్షల నిరుపేద విద్యార్థులకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించడం లేదని అన్నారు.సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ ఆరోపించారు. వారు మాట్లాడుతూ రీయంబర్స్మెంట్ స్కీమ్ను ఎత్తేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించమని, ఆర్ కృష్ణన్న అమరణ నిరాహార దీక్ష చేసి పేద వర్గాల కోసం అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒప్పించి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని పెట్టించాడు. యధావిధిగా ఈ పథకాన్ని కొనసాగించాలి చాలా కాలంగా పెండింగ్లో ఉన్న రూ. 8వేల కోట్ల ఫీజు రీయెంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఒకవైపు ఫీజు బకాయిలు చెల్లించకుండా మరోవైపు ఫీజుల స్కీములను ఎత్తేయడానికి ట్రస్ట్ బ్యాంకును ఏర్పాటు చేసి, దాని ద్వారా ఫీజులు చెల్లిస్తామన్న కొత్త నాటకంకు తెర లేపారని ఆరోపించారు. ఈ ప్రతిపాదన ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. బకాయిలు చెల్లించక బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ విద్యార్థులు ఇబ్బందులు పడు తున్నారని ఉన్నత చదువులు మానేసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుసున్నా కనీసం రూ. 20 రూపాయలు కూడా విద్యార్థులకు చెల్లించలేదన్నారు. పక్క రాష్ట్రమైన ఏపీలో ఇప్పటికే రెండు దఫాలుగా రూ. 1,500 కోట్లు విడుదల చేశారని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ కాలేజీ హాస్టళ్లలో సీట్లు లభించక విద్యార్థులు రైల్వేస్టేషన్, బస్టాండ్లలో స్నానాలు చేస్తూ రాత్రివేళ అక్కడే పడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కొత్తగా రాష్ట్రంలో 100 బీసీ కాలేజీ హాస్టళ్లను మంజూరు చేయాలని, ప్రస్తుతం ఉన్న హాసళ్లలో 20 శాతం సీట్లు పెంచాలని కోరారు. ఈ సమావేశంలో సామాజికవేత ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, బైరి దీపక్ గౌడ్, శివ, ఆకుల భువనేశ్వర్, గూడూరు నిఖిల్, మట్ట జస్వంత్, వెంకట్, సాయినాథ్, కౌశిక్, మల్లేష్, గణేష్, కళ్యాణ్, కార్తీక్, శ్రవణ్, శేఖర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ ఎడమ కాలువకు సాగునీరు విడుదల చేయాలి

• రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరపల్లి వెంకటేశ్వర్లు

**తొలి అక్షరం/మిర్యాలగూడ,జులై 16:** నాగార్జునసాగర్ ఎడుమ కాల్వకు సాగునీరు విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎన్ఎస్పీ ఈఈ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. అనంతరం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఆయకట్టు రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని, సాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం 560 అడుగుల నీరు చేరిందన్నారు. శ్రీశైలం నుండి సాగర్ ప్రాజెక్ట్ కు రోజు 50 వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుందని, ప్రాజెక్ట్ పూర్తిగా నిండే అవకాశం ఉన్నందున సాగర్ ఎడమ కాలువకు సాగునీరు విడుదల చేసి వానకాలం సాగు పనులలో ఉన్న రైతులందరికీ మేలు చేసి ఆదుకోవాలని వారు కోరారు. ప్రాజెక్టులో ఉన్న నీటిని సాగు, తాగు నీరు పేరిట ఆంధ్రా, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ప్రాజెక్టులో ముందుగా ఎడమ కాల్వ కు సాగు నీటిని విడుదల చేయాలని కోరారు. నీటి విడుదల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు .పంటల దిగుబడి అధికంగా రావడానికి, ప్రభుత్వ యంత్రాంగం, ఎన్ఎస్పి అధికారులు సహకరించాలని రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పాల్వాయి రామ్ రెడ్డి, మండల కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు పోలేపల్లి గోవింద్ రెడ్డి, గాయం వీరారెడ్డి , లిఫ్ట్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పాదూరి శశిధర్ రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు, మండల పార్టీ కార్యదర్శి రవి నాయక్, కోటిరెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు చౌగాని వెంకన్న, పీఏసీఎస్ డైరెక్టర్ వస్కుల సూర్యం తదితరులు పాల్గొన్నారు.




# 'వార్ 2' కొత్త పోస్టర్ షేర్ చేసిన తారక్



బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న భారీ స్పై థ్రిల్లర్ 'వార్ 2'. ఈ మూవీ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2019లో హృతిక్ నటించిన బ్లాక్‌బస్టర్ స్పై థ్రిల్లర్ 'వార్'కి ఇది సీక్వెల్‌గా వస్తున్న విషయం తెలిసిందే.

ఈ సినిమాలో హృతిక్ మరోసారి రా ఏజెంట్ మేజర్ కబీర్ ధాలివాల్ పాత్రలో కనిపించనున్నారు. తారక్ ఈ ఫ్రాంచైజీలో ప్రతినాయకుడి పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఆగష్టు 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రమోషన్స్ మొదలు పెట్టారు. ఈ క్రమంలో ఈ సినిమా విడుదలకు ఇంకా 30 రోజులే ఉందని తెలుపుతూ.. చిత్రం బృందం కౌంట్‌డౌన్ పోస్టర్‌ను విడుదల చేసింది. తాజాగా ఈ పోస్టర్‌ను 'ఎక్స్' వేదికగా తారక్ షేర్ చేశారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా.. యశ్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్నారు.

## పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందిన కియారా-సిద్ధార్థ్



బాలీవుడ్ నటుడు సిద్ధార్థ్ మల్హోత్రా, నటి కియారా అద్వాణీలకు తల్లిదండ్రులుగా ప్రమోషన్ వచ్చింది. కియారా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని ఈ జంట సోషల్‌మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ముంబై రిలియన్స్ ఆస్పత్రిలో కియారా ప్రసవించింది. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. ఈ సందర్భంగా సెలబ్రిటీలు, అభిమానులు వీరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు 2025 ఫిబ్రవరిలో ఈ జంట ప్రకటించారు. 2021లో విడుదలైన 'షేర్షా' అనే చిత్రంలో సిద్ధార్థ్, కియారా కలిసి నటించారు. ఆ సమయంలో వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయమే ప్రేమకు, ఆ తర్వాత పెళ్లికి దారి తీసింది.'కాఫీ విత్ కరణ్' సీజన్ 8లో కియారా తన ప్రేమ కథను పంచుకుంది. ఇటలీలో సిద్ధార్థ్ తనకు ప్రపోజ్ చేశాడని తెలిపింది. దీంతో 2023, ఫిబ్రవరి 7న వీరి వివాహం జరిగింది. ఇక సినిమాల విషయానికొస్తే.. కియారా త్వరలో ఎన్టిఆర్, హృతిక్ రోషన్ కాంబోలో వస్తున్న 'వార్-2' సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా ఆగస్టు 14న విడుదల కానుంది. సిద్ధార్థ్, జాన్వీ కపూర్‌తో కలిసి 'పరమ్ సుందరి' అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో పాటు అరునాబ్ కుమార్ దర్శకత్వంలో 'వివాన్: ది ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్'లో సిద్ధార్థ్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు.

# విద్యా వ్యవస్థను మార్చిన సినిమా..

## ప్రభుత్వాల్లో కదలిక





సినిమా ఇండస్ట్రీ సమాజంలో ఎంతో కొంత మార్పును తీసుకు వస్తుంది. హీరోల పాత్రల ప్రభావం యూత్ పై ఎక్కువగా ఉంటుంది. చాలా మంది కుర్రాళ్లు సినిమాల్లోని హీరోల పాత్రలను ఆదర్శంగా తీసుకుని మంచి పనులు లేదా చెడు పనులు చేయడం మనం చూస్తూ ఉంటాం. అయితే ప్రభుత్వాలు, వ్యవస్థలు సినిమాలను ఆదర్శంగా తీసుకోవడం ఎక్కడా జరగలేదు. సినిమాల్లో వచ్చే సన్నివేశాలను ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్న సందర్భం ఎక్కడా లేదు. అయితే గత ఏడాది చివర్లో వచ్చిన ఒక మలయాళ సినిమా మొత్తం ప్రభుత్వ విధానాలను మార్చేస్తుంది. వందల ఏళ్లుగా ఉన్న విద్యా వ్యవస్థ తీరును మార్చేసింది. మలయాళ సినిమా 'స్థానార్థి శ్రీకుట్టన్' అనే సినిమా పాఠశాల విద్య గురించి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎలా ఉంటారు అనే విషయాన్ని చూపిస్తూ సినిమా కథ సాగుతుంది. నలుగురు అల్లరి పిల్లల గురించి ఈ సినిమా కథ. వారిని సక్రమమైన మార్గంలో పెట్టే కథాంశంతో ఆ సినిమా సాగింది. శ్రీకుట్టన్ హీరోగా నటించిన ఈ సినిమాకు వినేష్ విశ్వనాథ్ దర్శకత్వం వహించాడు. పీఎస్ జయహరి సంగీతాన్ని అందించాడు. ఈ సినిమాలో బ్యాక్ బేంచ్ సిస్టంను తొలగించాలని చక్కని స్క్రీన్‌ప్లేతో చెప్పడం జరిగింది. బ్యాక్ బెంచ్‌ల్లో ఉన్న విద్యార్థులు తమ యొక్క ప్రతిభను చూపించడం లేదు. బ్యాక్ బెంచర్స్ అంటే చదువురాని వారు అనే అభిప్రాయం పడిపోయింది. ఆ విషయాన్ని హైలైట్‌గా చేస్తూ ఆ సినిమాను చేయడం జరిగింది. గత ఏడాది చివర్లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన స్థానార్థి శ్రీకుట్టన్ సినిమా కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునేలా చేసింది. క్లాస్ రూంలో బెంచ్‌లు ఇకపై యూ ఆకారంలో ఉండేలా నిర్ణయం తీసుకుంది. బ్యాక్ బెంచ్ అనేది లేకుండా స్కూల్స్ ని అన్ని క్లాస్‌ల్లో బెంచ్‌ల ఏర్పాటును కేరళ ప్రభుత్వం తీసుకు వచ్చింది. ఇప్పటికే చాలా స్కూల్స్ లో బ్యాక్ బెంచ్ లు లేకుండా చేసింది. కేరళలో ఇలాంటి విద్యా వ్యవస్థ మార్పులు చాలా స్పీడ్‌గా జరుగుతున్నాయి. అయితే ఇప్పుడు ఈ మార్పు తెలుగు రాష్ట్రాల్లోనూ వచ్చే అవకాశం కనిపిస్తుంది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన గొప్ప నిర్ణయం తీసుకుని బ్యాక్ బెంచ్‌లు లేకుండా చేశారు. ఇటీవల కలెక్టర్ దాసరి హరి చందన సికింద్రాబాద్‌లోని బోయిన్‌పల్లిలోని గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించారు. ఆ సమయంలో తరగతి గదిలో బ్యాక్ బెంచ్ లు లేకుండా చూడాలని సూచించారు. ఇంకా పలు రకాల సూచనలు స్కూల్ ప్రిన్స్‌పల్‌కి ఆమె చేశారు. అందులో ప్రధానంగా క్లాస్‌లోని బెంచ్‌లు ఒకదాని వెనుక ఒకటి కాకుండా సమాంతరంగా టీచర్‌కి అన్ని సమ దూరంలో ఉండేవిధంగా ప్లాన్ చేశారు. ఈ వ్యవస్థ వల్ల పిల్లల్లో ఆత్మ విశ్వాసం పెరుగుతుందని, బ్యాక్ బెంచర్స్ అనే ఆలోచన తగ్గుతుందని, ముందు బెంచ్ పిల్లలతో సమానంగా తాము ఉన్నామని వారు అనుకుంటారు. తద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి విద్యాలో ముందుకు సాగుతారని విశ్లేషకులు చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని స్కూల్స్‌లోనూ ఈ బ్యాక్ బెంచ్ అనేది లేకుండా చేయాల్సిన అవసరం ఉందని విద్యా వేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఆకాశవాణితో పాన్ ఇండియా స్టార్!



'కాంతార'తో కన్నడ స్టార్ రిషబ్ శెట్టి తనని తానే పాన్ ఇండియా స్టార్ గా ఆవిష్కరించుకున్నాడు. ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజ్ అయిన ఆసినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. స్వీయా దర్శకత్వంలో తెరకెక్కించి తొలి సినిమాతోనే టాలీవుడ్ లో పెద్ద స్టార్గా ఎదిగాడు. ఇప్పుడతడితో బడా నిర్మాణ సంస్థలే సినిమాలు నిర్మిస్తున్నాయి. కాంతార చాప్టర్ వన్‌కోసం హొంబలే ఫిల్మ్స్ 200 కోట్లు ఖర్చు చేస్తుందంటే రిషబ్ శెట్టిని వాళ్లెంతగా నమ్మారు ? అన్నది అద్దం పడుతుంది. అలాగే హనుమాన్‌సీక్వెల్ గా రూపొందుతున్న జైహనుమాన్‌లో నటిస్తున్నాడు. ఎంతో మంది నటులు ఉన్న ప్రశాంత్ వర్మ ఏరి కోరి మరీ రిషబెట్ శెట్టిని తీసుకున్నాడు. అలాగే బాలీవుడ్ లో ఛత్రపతి శివాజీ మహరాజ్ స్టోరీని రిషబ్ శెట్టి తెరకెక్కిస్తున్నాడు. ఇవన్నీ ఎలా సాధ్యమవుతున్నాయంటే? కేవలం అతడిలో ఉన్న ప్రతిభతోనే అన్నది సుస్పష్టం. స్టోరీలు..పాత్రల పరంగా రిషబ్ శెట్టి థింకింగ్ ప్రోసస్ యూనిక్ గా ఉంటుంది.రొటీన్ సినిమాలు...రెగ్యులర్ కమర్శియల్ చిత్రాలకు భిన్నంగా ప్రయత్నించం అతడు ప్రత్యేకత. అందుకే అతడిని నమ్మి నిర్మాతలు వందల కోట్లు పెట్టుబడి పెడుతున్నారు. సాధారణంగా పెద్ద స్టార్ అయితే తప్ప ఇంత మొత్తంలో ఇన్వెస్ట్ చేయరు. కానీ రిషబ్ శెట్టి మల్టీ ట్యాలెంటెడ్ పర్సనాల్టీ. నటనతో పాటు డైరెక్షన్ చేస్తాడు. సొంతంగా కథల్ని తానే రాసుకుంటాడు. ఇలాంటి క్వాలిటీలు ఉన్న రేర్ ఆర్టిస్ట్ కావడంతో నిర్మాతలు నమ్మకంగా ముందుకెళ్తున్నారు.


# వీరమల్లు.. క్రిష్ కూడా బిజీబిజీగా..

టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి గురించి అందరికీ తెలిసిందే. తన మేకింగ్ అండ్ టేకింగ్ తో ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. స్పెషల్ ఫ్యాన్ బేస్ సొంతం చేసుకున్నారు. ఇప్పుడు ఘాటీ మూవీతో బిజీగా ఉన్నారు. స్టార్ హీరోయిన్ అనుష్క లీడ్ రోల్ లో నటిస్తున్న ఆ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. అయితే దాని కన్నా ముందు క్రిష్ దర్శకత్వం వహించిన హరిహర వీరమల్లు చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఆ సినిమాలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లీడ్ రోల్ లో నటించారు. భారీ బడ్జెట్ తో ఏఎం రత్నం దర్శకత్వం వహించిన ఆ చిత్రం.. ఇప్పుడు జులై 24న రిలీజ్ కానుంది. ఐదేళ్ల పాటు సెట్స్ పై ఉన్న ఆ మూవీ.. థియేటర్స్ లో మరో ఎనిమిది రోజుల్లో సందడి చేయనుంది. దీంతో ప్రమోషన్స్ చేస్తున్నారు మేకర్స్. అయితే క్రిష్.. వీరమల్లు మూవీకి ముందు దర్శకుడిగా వ్యవహరించారు. మూడేళ్ల పాటు పనిచేశారు. షూటింగ్ ను చాలా వరకు కంప్లీట్ చేశారు. స్క్రిప్ట్ ను సినిమా రూపంలో మార్చారు. ఆ తర్వాత అనూహ్యంగా ప్రాజెక్టు నుంచి తప్పుకున్నారు క్రిష్. దీంతో జ్యోతి కృష్ణ ఆ బాధ్యతలు తీసుకుని సినిమాను కంప్లీట్ చేశారు. కానీ క్రిష్ ను మాత్రం ఎవరూ మర్చిపోరు. సినిమాకు సంబంధించిన పూర్తి అవగాహన ఆయనకు ఉంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఎందుకంటే 75 శాతం చిత్రీకరణ పూర్తి చేశారని టాక్ ఉంది.అయితే ఇప్పుడు వీరమల్లు ప్రమోషన్స్ టైమ్ లో ఆయన కనపడకపోవడంతో సినీ ప్రియులు, అభిమానులు ఫీల్ అవుతున్నారు. ఒక్కటంటే ఒక్క ఈవెంట్ లో కూడా సందడి చేయకపోవడంతో పెద్ద లోటుగా భావిస్తున్నారు. కనీసం ఒక్క ఇంటర్వ్యూ అయినా ఇస్తారని ఆశించినా.. అది కూడా లేదని నెట్టింట కామెంట్లు పెడుతున్నారు. కానీ ప్రమోషన్స్ కు వచ్చినా రాకపోయినా కష్టాన్ని ఎప్పుడూ మర్చిపోమని అంటున్నారు. అదే సమయంలో క్రిష్ కు ఇప్పుడు వీరమల్లు ప్రమోషన్స్ లో పాల్గొనే అంత టైమ్ లేదని మరికొందరు చెబుతున్నారు. ఎందుకంటే ఆయన తెరకెక్కిస్తున్న ఘాటీ ఇప్పటికే పలుమార్లు వాయిదా పడింది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ఇంకా కంప్లీట్ అవ్వకపోవడంతో కొత్త డేట్ ప్రకటించలేదు. దీంతో వాటిని దగ్గరుండి పూర్తి చేస్తున్నారని తెలుస్తోంది. అందుకే వీరమల్లు ప్రమోషన్స్ లో పాల్గొనడం లేదని సమాచారం. మరి నిజమేంటో ఆయనకే తెలియాలి.




# దిష్టి తగిలేలా మెగా కపుల్

టాలీవుడ్ మోస్ట్ బ్యూటీ ఫుల్ కపుల్స్‌లో మెగా హీరో వరుణ్ తేజ్ - లావణ్య త్రిపాఠి దంపతులు ఉంటారు అనడంలో సందేహం లేదు. సుదీర్ఘ కాలం పాటు ప్రేమలో ఉన్న వీరిద్దరూ 2023లో ఇటలీలోని టస్కానీలో వివాహం చేసుకున్నారు. మెగా ఫ్యామిలీ తో పాటు సన్నిహితలు, స్నేహితులు ఈ వివాహానికి హాజరు అయ్యారు. పెళ్లి తంతు వైభవంగా జరిగింది. పెళ్లి వేడుకకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు తెగ వైరల్ అయ్యాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు వీరిద్దరు కలిసి ఉన్న ప్రతి ఫోటో నెట్టింట వైరల్ కావడం మనం చూస్తూనే ఉన్నాం. ఈ మధ్య కాలంలో వరుణ్-లావణ్య త్రిపాఠి కలిసి ఉన్న పోటో సోషల్ మీడియా ద్వారా రాకపోవడంతో అభిమానులు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. ఎట్టకేలకు వరుణ్-లావణ్యల కొత్త ఫోటో సోషల్ మీడియా ద్వారా వచ్చింది. ఎప్పటిలాగే ఈ ఫోటోకు నెటిజన్స్ నుంచి మంచి స్పందన దక్కింది. మెగా ఫ్యాన్స్ ఈ ఫోటోను తెగ షేర్ చేసుకుంటూ లైక్ చేస్తున్నారు. మరికొందరు ఈ ఫోటోలో ఇద్దరు చాలా బాగున్నారు అంటూ కామెంట్ చేస్తున్నారు. లావణ్య త్రిపాఠి ప్రస్తుతం గర్భంతో ఉన్న విషయం తెల్సిందే. మే నెలలో వీరు తాము తల్లిదండ్రులం కాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. దాంతో అతి త్వరలోనే మెగా ఫ్యామిలీ ఇంట కొత్త మెంబర్ యాడ్ కాబోతున్నాడు. లావణ్య గర్భవతిగా ఉన్న ఈ సమయంలో మరింత అందంగా కనిపిస్తున్నారు అంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోలో వీరిద్దరినీ చూస్తే ఎవరి దిష్టి అయినా తగిలేలా ఉందని కొందరు కామెంట్ చేస్తున్నారు.



# హీరో రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు మృతి



టాలీవుడ్ హీరో రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు (90) కన్నుమూశారు. హైదరాబాద్‌లోని రవితేజ నివాసంలో నిన్న రాత్రి రాజగోపాల్ రాజు తుదిశ్వాస విడిచారు. దీంతో రవితేజ ఇంట్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఈ విషయం తెలిసిన టాలీవుడ్ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. రవితేజ సన్నిహితులు, ఇతర నటులు ఉదయాన్నే ఆయన ఇంటికి చేరుకుని రాజగోపాల్ రాజు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారు.రాజగోపాల్ రాజుకు ముగ్గురు కుమారులు కాగా, వారిలో రవితేజ పెద్ద కుమారుడు. రెండో కుమారుడు భరత్ 2017లో కారు ప్రమాదంలో మరణించారు.